# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 195 | మంగళవారం 10–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in






# నాడు అవమానపడ్డాం నేడు గర్విస్తున్నాం

- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- సచివాలయంలో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హాజరైన మంత్రులు, కీలక నేతలు
- గీత రచయిత అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి
- విగ్రహ రూపకర్తలు గంగాధర్, రమణారెడ్డిలకు సన్మానం..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఈ రోజు (డిసెంబర్ 9) చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్లు అవహేళనకు గురైందని చెప్పారు. రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరం 'టీజీ' అని రాసుకున్నామని, వాహనాలు, కార్యాలయాల మీద కూడా అదే రాసుకున్నామని చెప్పారు. కానీ, గత ప్రభుత్వం మాత్రం 'టీజీ' అక్షరాలు కాదని, టీఎస్ అని పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. '' ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం. ఉద్యమ రోజుల్లో ఎక్కడ విన్నా.. 'జయ జయహే తెలంగాణ' వినిపించేది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ గీతానికి గౌరవం దక్కలేదు. అందుకే మేం 'జయజయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించాం. పదేళ్లపాటు తెలంగాణ తల్లి వివక్షకు గురైంది. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు. తమ పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించారు. వారిని గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉంది. మొత్తం 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, అమరవీరుల స్తూపం రూపశిల్పి ఎక్కా యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, బండి యాదగిరి, గూడ అంజయ్య, గద్దర్, జయరాజ్ కుటుంబాలకు రూ.కోటి చొప్పున నగదు, 300 గజాల స్థలం బహుమానంగా ఇస్తున్నాం'' అని రేవంత్ రెడ్డి తెలిపారు.

తొలి ప్రకటన వచ్చింది ఈ రోజే: భట్టి విక్రమార్క

డిసెంబర్ 9వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన డిసెంబర్ 9నే వచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ, ఆ ఆకాంక్షలు మాత్రం గత పదేళ్లు నెరవేరలేదని చెప్పారు.

మిగతా 2లో



# తెలంగాణ తల్లి ఆకృతిని ఎవరు మార్చమన్నారు?

- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని తెలంగాణపై దాడి చేస్తున్నారు
- ప్రభుత్వం మారితే తెలంగాణ తల్లి విగ్రహం మారాలా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి కేసీఆర్ తన దీక్షతో తెలంగాణ ప్రకటనకు శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మేడ్చల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉన్నంత వరకు రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ నాయకత్వంలో జరిగిందని గుర్తిస్తారన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని తెలంగాణపై దాడి చేస్తున్నారని.. కేసీఆర్‌ను చిన్నగా చేసి చూపెట్టే ప్రయత్నంలో అస్తిత్వం మీద దాడి జరుగుతోందని విమర్శించారు.

ఆర్టీసీ లోగోలో కాకతీయ కళాతోరణం మాయం అయిందని.. తెలంగాణ తల్లిలో బతుకమ్మ మాయం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు లేవని రేవంత్ రెడ్డికి అర్థం

మిగతా 2లో

# మాజీ సర్పంచుల అరెస్ట్‌లపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం

- పెండింగ్ బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



పెండింగ్ బిల్లులు చెల్లించాని కోరుతూ, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వస్తున్న మాజీ సర్పంచుల సంఘం నాయకులను, మాజీ సర్పంచులను ఎక్కడిక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం సర్పంచులు గొంతెత్తితే పాపం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుండటం శోచనీయమన్నారు. ఏడాది కాలంగా మాజీ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం దుర్మార్గమన్నారు. ఇప్పటికే నాలుగైదు సార్లు హైదరాబాద్‌కు వచ్చి మొర పెట్టుకున్నారని.. నిరసనలు తెలిపితే నిర్బంధిస్తున్నారు. అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.


అప్పులు చేసి, భార్య పిల్లల మీద బంగారం అమ్మి పనులు చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు వేడుకుంటే ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తోందంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారన్నారు. ఉత్తమ గ్రామాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచాయతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర కీలకమన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి వారి పట్ల ఎందుకు ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గుప్పించారు. బడా కాంట్రాక్టర్లకు వందల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారు.. కానీ పేద సర్పంచులు పనులు చేసిన పాపానికి శిక్ష వేస్తున్నారన్నారు.

మిగతా 2లో

# తెలంగాణ తల్లి విగ్రహం.. మార్చకుండా చట్టం..

- తెలంగాణ తల్లి స్వరూపం అనేక రూపాల్లో ఉన్నాయి..
- సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది..
- భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా ఉండేలా చూస్తాం..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా ఉండేలా చూస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ తల్లి స్వరూపం అనేక రూపాల్లో ఉన్నాయని అన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని రూపకల్పన చేసి సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని చారిత్రక, సంస్కృతికి అద్దం పడుతూ.. కంటే, హారంతో, కాళ్ళకు మెట్టెలతో, పచ్చని చీరతో,

మిగతా 2లో

# గ్రూప్2 హాల్ టికెట్లు విడుదల

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్2 హాల్ టికెట్లు విడుదలయ్యాయి. గ్రూప్2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అధికారులు 1368 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా గ్రూప్2 పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్‌లను TSPSC విడుదల చేసింది. గ్రూప్2 ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లను https://websitenew.tspsc.gov.in/ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడే..

- పౌరసత్వం కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించాడని కోర్టు మండిపాటు
- చెన్నమనేనికి రూ. 30 లక్షలు ఫైన్
- ఆయన జర్మన్ పౌరుడేనని నిర్ధారించిన కోర్టు

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు తెలంగాణ హైకోర్టు లో షాక్ తగిలింది. పౌరసత్వం కేసులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడేనని హైకోర్టు తేల్చిచెప్పింది. జర్మనీ పౌరుడిగా

మిగతా 2లో



# ఆర్‌బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ప్రస్తుత ఆర్.బి.ఐ గవర్నర్ శక్తి కాంత్ దాస్ స్థానంలో నూతన ఆర్బీఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా పదవి బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి డిసెంబర్ 10, 2024 తో

మిగతా 2లో

# సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదు

- మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు..
- అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా?
- కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన..




**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

సోనియా గాంధీ లేకుంటే ఈ జన్మలోనే కాదు మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ ముందుగా సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె పుణ్యానే తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈరోజు తెలంగాణ ప్రకటించిన సోనియమ్మకు శుభాకాంక్షలు తెలిపాల్సింది పోయి.. బయట నినాదాలు చేయడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో అసలు తెలంగాణ పదమే లేదని మంత్రి అన్నారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి

మిగతా 2లో

## తెలంగాణ తల్లి విగ్రహం..
# మార్చకుండా చట్టం..

మొదటి పేజీ తరువాయి



మన పంటలకు చిహ్నంగా రూపొందించామన్నారు.తెలంగాణ తల్లికి వాడిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు టీజీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని భట్టి విక్రమార్క తెలిపారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. ప్రతి ఏడాది 9వ తేదీని తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింని భట్టి విక్రమార్క తెలిపారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరు మార్పును కూడా పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడే..


మొదటి పేజీ తరువాయి



ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని.. తప్పుడు డాక్యుమెంట్లతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆయనకు రూ.30లక్షల జరిమానా విధించింది. నెలలోపు చెల్లించాలని స్పష్టం చేసింది. దీనిలో రూ.25లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, రూ. 5లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. తప్పుడు సమాచారంతో ఎన్నికల్లో పోటీ చేశారంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో చెన్నమనేని రమేశ్‌కు వ్యతిరేకంగా ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

## ఆర్‌బీఐ కొత్త గవర్నర్ గా
# సంజయ్ మల్హోత్రా

మొదటి పేజీ తరువాయి



డిసెంబర్ 10, 2024 తో పదవీకాలం ముగియనున్న శక్తికాంత దాస్ స్థానం లో మల్హోత్రా బాధ్యతలు స్వీకరించనున్నారు ఆర్‌బీఐ 26వ గవర్నర్‌గా మల్హోత్రా బాధ్యతలు చేపడతారు.
సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్ కు చెందిన 1990 బ్యాచ్ ఐఏస్ అధికారి. వి నేపథ్యంలో నూతన ఆర్.బి.ఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా కు కీలక బాధ్యతలు అప్పగి స్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది, కాగా రేపటి నుంచి ఈ పదవిలో కొనసాగుతారు..



## మాజీ సర్పంచుల అరెస్ట్‌లపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఇదేం న్యాయం.. ఇంకెన్నాళ్ళు వాళ్లు ఇలా రోడ్డెక్కి పోరాటం చేయాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి లేదా పంచాయతీ శాఖ మంత్రి మాజీ సర్పంచులను చర్చలకు పిలవాలని, వారి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## తెలంగాణ తల్లులే కాంగ్రెస్‌ను గద్దె దించుతారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సిద్ధమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ తల్లుల లాంటి మహిళలను అరెస్టు చేయించారని భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 18 వేలు జీతం ఇవ్వాలంటూ ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలపైకి కాంగ్రెస్ ప్రభుత్వమే పోలీసులను ఉసిగొల్పిందని ఆరోపించారు. రాష్ట్రంలో 12 వేల మంది సర్పంచ్‌లు ఆందోళన చేస్తున్నారని, వారి గోడును పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రభుత్వ పెద్దలు చేపట్టిన పనులకు రూ.వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని, చిన్న చిన్న పనులు చేసిన సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాలంగా ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ విఫలమైందన్నారు. "గ్రామాల్లో వీధిదీపాలకు కూడా డబ్బులు ఇవ్వడం లేదు. ఆరోగ్య సేవలు అందించే ఆశా కార్యకర్తలను పట్టించుకోకుండా, మాజీ సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తోంది. ఇవాళ ప్రతి పోలీస్‌స్టేషన్ రణరంగమైంది. రాష్ట్రంలోని ప్రతి మహిళ ఘోషిస్తోంది. కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడుతున్నాయి. మహిళాలోకమంతా ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దించుతుంది" అని రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.

**సీఐపై చేయి చేసుకున్న ఆశా వర్కర్**

ఆశా కార్యకర్తల ఆందోళనతో కోఠి డీఎంహెచ్‌ఎస్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఆందోళన చేస్తున్న ఆశాలను పోలీసులు అడ్డుకోవడంతో వారి మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో సుల్తాన్ బజార్ సీఐ శ్రీనివాస్‌పై ఓ ఆశా కార్యకర్త చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ తల్లి ఆకృతిని ఎవరు మార్చమన్నారు?

మొదటి పేజీ తరువాయి




అయిందంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇస్తే మీకు పరిపాలన రాదని అన్నారని.. పదేళ్ళలో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. తెలంగాణ భాషను, యాసను వెక్కిరించారన్నారు. ఇందిరాగాంధీ భారతమాతను హరిద్వార్‌లో ఏర్పాటు చేశారన్నారు. సమైక్య పాలకులు పగబడితే 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. హంతకులే సంతాపం తెలిపినట్లు తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుకున్న వాళ్ళు తెలంగాణ తల్లి బీదగా ఉండాలని రూపాన్ని మార్చారంటూ కేటీఆర్ విమర్శించారు. ప్రపంచంలో ఆలిని మార్చిన వాళ్ళు ఉన్నారు.. కానీ తల్లిని మార్చిన మూర్ఖులు ఎవరూ లేరని తీవ్రంగా వ్యాఖ్యానించారు.తెలంగాణ తల్లి ఆకృతిని ఎవరు మార్చమన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం మారితే తెలంగాణ తల్లి విగ్రహం మారాలా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయం చేస్తారా అంటూ ప్రశ్నలు గుప్పించారు. తెలంగాణను మాయం చేయాలనే కుట్ర కనబడుతోందన్నారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన వంద సీట్లతో బీఆర్ఎస్ గెలుపు పక్కా అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన మొదటి రోజే తెలంగాణ తల్లి స్థానంలో పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు పంపుతామన్నారు. సెక్రటేరియట్‌లో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీ భవన్‌కు పంపడం పక్కా అంటూ కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణలో సాంస్కృతిక విప్లవం రావాలన్నారు. నేడు జరిగిన అపచారానికి ప్రజలు ఏకం కావాలన్నారు.
ఉద్యమ కాలం నాటి తెలంగాణ తల్లి ఫోటోను సోషల్ మీడియాలో డీపీగా పెట్టుకుందామని బీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేద్దామంటూ సూచించారు. రుణమాఫీ అయిందని రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్తున్నారని కేటీఆర్ అన్నారు. ఘట్‌కేసర్ రైతు కోఆపరేటివ్ సొసైటిలో 1190 మంది రైతులు ఉంటే ఒక్కరికి రుణమాఫీ కాలేదన్నారు. వచ్చే సంవత్సరం పార్టీని పునర్నిర్మాణం చేసుకుందామని కేటీఆర్ పార్టీ కార్యకర్తలు, నేతలకు సూచించారు. పార్టీ మెంబర్ షిప్ ప్రారంభిద్దామని పేర్కొన్నారు.

## సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదు

మొదటి పేజీ తరువాయి



కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు.
ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బుల్లెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు.
ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు.
తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెక్లెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.
మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లెస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.



## తెలంగాణ తల్లికి నీ చెల్లి రూపం ఇచ్చినప్పుడు ఏమైంది?

○ సీతక్క వైల్డ్ ఫైర్ స్పీచ్

తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :

కేటీఆర్ మీ చెల్లి రూపం తెలంగాణ తల్లికి ఇచ్చావు. అదే రూపం తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూశావు. నేడు తెలంగాణ సమాజం గర్వించే స్థాయిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుంటే ఓర్వలేక కుల్లు రాజకీయాలకు తెర తీస్తున్నావు. ప్రజలన్నీ గమనిస్తున్నారు తెలుసుకో అంటూ మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు మంత్రి సీతక్క కీలక కామెంట్స్ చేశారు. సీతక్క చేసిన కామెంట్స్ తో అసెంబ్లీ సైలెంట్ కావడం విశేషం. అంతలా అసెంబ్లీ సైలెంట్ అయ్యేలా మంత్రి సీతక్క చేసిన కామెంట్స్ ఏమిటో చూద్దాం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు తొలిరోజు ప్రారంభం కాగానే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్ష అంటూనే, 60 సంవత్సరాల పోరాటాన్ని గుర్తు పెట్టుకొని తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని నాడు ప్రకటించారన్నారు. ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న సోనియా గాంధీకి మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ సొంత రాజకీయ అజెండాతో వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవన రూపం, తల్లి ఆశీర్వాదం అన్ని కలగలిపిన నిండైన రూపం తెలంగాణ తల్లి రూపమన్నారు. అటువంటి తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడంపై యావత్ తెలంగాణ గర్విస్తుందన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పార్టీ జెండాలకు రూపం, రంగులు ఇచ్చుకున్నారే కానీ తెలంగాణ తల్లికి అధికారికంగా రూపం ప్రకటించలేదన్నారు. అది కూడా కేటీఆర్ తన చెల్లి రూపాన్ని విగ్రహ రూపమిచ్చి, తెలంగాణ తల్లి విగ్రహమని నాడు విస్తృత ప్రచారం చేశారని మంత్రి తెలిపారు.ఇలా మంత్రి సీతక్క మాట్లాడుతున్న సమయంలో బీజేపీకి చెందిన పలువురు సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడంపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తనను అకారణంగా జైల్లో పెట్టారని, ఏ పార్టీలో ఉన్నా ప్రజల పక్షాన పోరాటం చేశానంటూ మంత్రి సీరియస్ అయ్యారు. తెలంగాణ ఏర్పాటును అపహస్యం చేసిన బీజేపీ తెలంగాణ అస్తిత్వం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని సీతక్క సీరియస్ కావడంతో అసెంబ్లీ సైలెంట్ గా మారింది.

## నాడు అవమానపడ్డాం
# నేడు గర్విస్తున్నాం

మొదటి పేజీ తరువాయి



"ప్రజలు తొమ్మిదిన్నరేళ్లు నిర్బంధాల మధ్య గడిపారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టి అతలాకుతలం చేశారు. భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ కింద రూ.21వేల కోట్లు ఇచ్చాం. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాన్ని ఇచ్చారు. భారీ అప్పుల్లో ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పదేళ్లపాటు విద్యార్థుల డైట్ ఛార్జీలను గత ప్రభుత్వం పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డైట్ ఛార్జీలను ఒకేసారి 40శాతం పెంచాం. గురుకులాలకు కూడా గత ప్రభుత్వం సరైన భవనాలు నిర్మించలేదు" అని భట్టి అన్నారు.




## మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ నేతలకు ఎక్కుతాయో లేదో!

తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు.దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్.ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన.
ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు.బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే... టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

## రేవంత్‌రెడ్డి దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోంది: ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :



తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందని మండిపడ్డారు. విగ్రహం నుంచి బతుకమ్మను మాయం చేశారని.. తెలంగాణ ప్రత్యేకత లేకుండా చేశారని చెప్పారు. ఆమెకు నివాళులర్పించే అర్హత రేవంత్‌రెడ్డికి లేదని కవిత పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# సిరియా సంక్షోభం.. భారత్ స్పందన ఇదే

**తెలంగాణ ముచ్చట్లు, సిరియా:**

దశాబ్దానికి పైగా అంతర్యుద్ధంలో కొట్టుమిట్టాడుతున్న సిరియాలో ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి నెలకొంది. తిరుగుబాటుదారుల విజృంభనతో అధ్యక్షుడు బషర్ అల్అసద్ దేశాన్ని వీడాల్సి వచ్చింది. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయి.. సిరియా పూర్తిగా తిరుగుబాటుదారుల నియంత్రణలోకి వెళ్లినట్లయింది. ఈ పరిణామాలపై తాజాగా భారత విదేశాంగశాఖ స్పందించింది. ఆ దేశంలో మళ్లీ స్థిరత్వం రావాలని ఆకాంక్షించింది.

“సిరియా లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను సునిశితంగా గమనిస్తున్నాం. దేశ ఐక్యత, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అక్కడి అన్ని పార్టీలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. సిరియా ప్రజల అభీష్టానికి అనుగుణంగా శాంతిస్థాపన జరిగేలా సమ్మిళిత రాజకీయ ప్రక్రియ ఉండాలని సూచిస్తున్నాం” అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆ దేశంలో ఉన్న భారతీయుల భద్రత కోసం డమాస్క స్‌లోని ఇండియన్ ఎంబసీ నిరంతరం పనిచేస్తోందని పేర్కొంది.

సిరియాలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ.. అక్కడి భారతీయుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే వారంతా సురక్షితంగా ఉన్నట్లు విదేశాంగశాఖ వర్గాలు ఆదివారం వెల్లడించాయి. డమాస్కస్‌లోని మన రాయబార కార్యాలయాన్ని అన్నివేళలా తెరిచే ఉంచినట్లు పేర్కొన్నాయి.తిరుగుబాటుదారుల ఆక్రమణతో అధ్యక్షుడు అసద్ తన కుటుంబంతో సహా రష్యాకు శరణార్థిగా చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన మాస్కోలో ఉన్నారు. అధికార బదిలీపై తిరుగుబాటుదారులతో చర్చలు జరిపాకే అసద్ సిరియా వీడారని రష్యా ప్రభుత్వం తెలిపింది.



ఇక, అసద్ వెళ్లిపోయిన తర్వాత అధ్యక్ష భవనంలోకి ప్రజలు దూసుకెళ్లారు. అక్కడి ఫర్నిచర్, ఇతర వస్తువులను ఎత్తుకెళ్లిన దృశ్యాలు బయటికి వచ్చాయి. అధ్యక్షుడికి సంబంధించిన ప్రైవేటు గ్యారేజీలో కోట్ల రూపాయల విలువైన పోర్ష్, లంబోర్గిని, ఫెరారీ వంటి కార్లు ఉన్న వీడియోలు వైరల్ అయ్యాయి.



# కర్ణాటక ప్రభుత్వ తీరుపై ఏక్‌నాథ్ శిందే విమర్శలు

**తెలంగాణ ముచ్చట్లు, ముంబయి:**

ముంబయి: కర్ణాటక ప్రభుత్వం తీరుపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే అసంతృప్తి వ్యక్తం చేశారు. బెళగావిలో నిరసనలు తెలుపుతున్న మహారాష్ట్ర ఏకీకరణ్ సమితి కార్యకర్తలపై పోలీసుల్ని ప్రయోగించడాన్ని ఖండించారు. సరిహద్దులో మరాఠా మాట్లాడుతున్న ప్రజలపై కర్ణాటక సర్కారు అణచివేత వ్యూహాలను అనుసరిస్తోందని మండిపడ్డారు. సోమవారం ఉదయం కర్ణాటకలోని సువర్ణ విధాన్ సౌధలో జరిగిన అసెంబ్లీ సమావేశాలను వ్యతిరేకిస్తూ మహారాష్ట్ర ఏకీకరణ్ సమితి కార్యకర్తలు, నేతలను ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడంపై తాజాగా శిందే స్పందించారు. మహారాష్ట్ర శాసన మండలి సమావేశంలో భాగంగా ఈ అంశంపై శిందే స్పందించారు. మహారాష్ట్రతో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో మరాఠా మాట్లాడే ప్రజలపై ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరి అన్యాయమన్నారు. మహారాష్ట్ర మండలిలో ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. మహారాష్ట్ర ఏకీకరణ్ సమితి నిర్వహించే సమావేశాన్ని కర్ణాటక ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, ప్రజా ప్రతినిధులను నిర్బంధించిందని తెలిపారు. మరోవైపు, ఇరు రాష్ట్రాల మధ్య ఎప్పటినుంచో ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించేందుకు అమిత్ షాతో గతంలో సమావేశం జరిగిందన్నారు. ఆ సమావేశంలో సానుకూలంగా చర్చలు జరిగినప్పటికీ.. కర్ణాటక ప్రభుత్వం ఈ తరహాలో వ్యవహరించడం గర్హనీయమన్నారు.

# ఉదయించే సూర్యుడికి శత్రువుగా ఉంది రెండాకుల గుర్తే..

**తెలంగాణ ముచ్చట్లు తమిళనాడు:**



ఇటీవల తెలుగువారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సినీ నటి కస్తూరి కొంతకాలం పాటు జైలుకు కూడా వెళ్లి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె తమిళనాడు రాజకీయాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కస్తూరి ఓ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కీలక పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలను ఉద్దేశిస్తూ రాష్ట్రంలో ఉదయించే సూర్యుడికి శత్రువుగా రెండాకుల గుర్తే 60 ఏళ్లు నుంచి ఉందని అన్నారు. ఇక కొత్తగా టీవీకే పార్టీ స్థాపించిన నటుడు విజయ్ ఇంకా పార్టీ గుర్తు తీసుకోలేదని, ఆయన ఏ చిహ్నం తీసుకుంటున్నారో తనకు తెలియదన్నారు.ఓ పార్టీ కూటమికి వ్యతిరేకంగా అన్నీ పార్టీలు వేర్వేరుగా పోరాడుతున్నాయని, కానీ అలా కాకుండా అవన్నీ కూడా ఒకే గొడుగు కిందికి రావాలని కస్తూరి అన్నారు.తమ సమస్యలన్నింటికీ అధికార పార్టీనే కారణమనే మానసికస్థితికి ప్రజలు వచ్చేశారన్నారు. ఇక తాను జైలుకు వెళ్లినప్పుడు తనకు మద్దతుగా మొదట మాట్లాడిన వ్యక్తి సీమాన్ అని ఆమె తెలిపారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, సీమాన్ కూడా ఈసారి ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలనుకుంటున్నారని కస్తూరి వివరించారు.

నటి కస్తూరిని కొద్ది రోజుల క్రితం అరెస్ట్ చేసి జైలుకు పంపిన సంగతి తెలిసిందే.దీని గురించి ఆమె మాట్లాడుతూ... ‘ఆదివారం అరెస్ట్ చేశారు. బుధవారం బయటకు వచ్చేశా. నేను జైలు లోపలికి వెళ్లక ముందే అక్కడున్న వారందరికీ నేను వస్తున్నానని తెలిసిపోయింది.

‘స్టాలిన్ ఈమెను లోపలికి పంపాడట’ అని వాళ్లు అనుకుంటూంటే నేను విన్నాను. అక్కడ నాకు ఒక స్పెషల్ సెల్ ఇచ్చారు. తొలిసారి వచ్చిన ఖైదీలందరూ దానిలోనే ఉంటారట. నాకు కొత్త పళ్లెం, కొత్త లోటా ఇచ్చారు. జైలు సిబ్బంది బాగా చూసుకున్నారు. ఇక్కడో విషయం చెప్పాలి. జైలు జీవితం సినిమాలో చూపించినట్లు ఉండదు. నేను అనేక సినిమాల్లో, సీరియల్స్‌లో జైలు సీన్లు చేశాను. కానీ నిజమైన జైలు వేరేలా ఉంది.మరో విషయం ఏమిటంటే... తమిళ ‘బిగ్‌బాస్’లోకి నేను ఒకసారి స్పెషల్ ఎంట్రీగా వెళ్లాను. ఆ సమయంలో ‘బిగ్‌బాస్ జైలు’లో ఉండాల్సి వచ్చింది. వాస్తవానికి అక్కడ కన్నా నిజమైన జైలులోనే బాగుంది. నిజమైన జైలులో ప్రమాదకరమైన వారు ఉంటారు. అమాయకులు కూడా ఉంటారు. జైలుకు వెళ్తున్నప్పుడు మొదట్లో నాకు అవమానంగా అనిపించింది. కానీ నా స్నేహితులు... ‘నువ్వు నేరం చేసి జైలుకు వెళ్లలేదు.. ఒక సిద్ధాంతం కోసం వెళ్తున్నావు’ అన్నారు. నిజమే కదా అని అనిపించింది. ఇక్కడొక విషయం చెప్పాలి. నేను జైలుకు వెళ్లకపోతే నా తెలుగు కుటుంబ సభ్యులు ఏమనుకుంటున్నారో తెలిసి ఉండకపోయేది. ఆ విధంగా చూస్తే నాకు మంచే జరిగింది..” అని చెప్పారు.



# సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బలమైన ఆయుధం

- **రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ నియామకం**

**రంగారెడ్డి,తెలంగాణ ముచ్చట్లు :**

రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ నియామకాన్ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి అధికారికంగా ప్రకటించారు. నియామక పత్రాన్ని అందజేస్తూ, సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) 2005 యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు.

డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ప్రభుత్వ కార్యకలాపాలపై స్పష్టమైన సమాచారం అందించే హక్కును కల్పిస్తుందని, ఈ చట్టం పకడ్బందీగా అమలు కావడం అవసరమని అన్నారు. 30 రోజుల్లో సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రాణహాని లేదా అత్యవసర పరిస్థితుల్లో 48 గంటల లోపే సమాచారాన్ని అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**సమాచార హక్కు చట్టం ఉపయోగాలు:**

- గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో ప్రజల కోసం ఈ చట్టం ఉపయోగపడుతుంది.
- ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తేవడంలో ఇది బలమైన ఆయుధంగా పనిచేస్తుంది.
- అవసరమైన సమాచారాన్ని మాత్రమే కోరాలని, దుర్వినియోగం చేయరాదని ప్రజలకు సూచించారు.

**ముచ్చర్ల మల్లేష్ వ్యాఖ్యలు:**

రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో 4(1)(బి) ప్రకారం 17 అంశాల సమాచారం ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. మూడో వ్యక్తి సమాచార విషయంలో ప్రజా ప్రయోజనాల కోసం సెక్షన్ 11(1) ప్రకారం సమాచారం అందించవచ్చని చెప్పారు.

**ప్రత్యేక సూచనలు:**

సమాచార హక్కు చట్టం కింద సిబిఐ, సిఐడి, దేశ భద్రత, పోలీస్ స్టేషన్ భద్రత వంటి సమాచారం మినహాయించబడినట్లు స్పష్టంచేశారు. సమాచారం ఇవ్వని అధికారులపై కఠిన చర్యలు, జరిమానాలు విధించే అధికారం సమాచార హక్కు చట్టం కమిషనర్‌కి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, గుండెల రాయుడు, జి.ప్రియ రెడ్డి, ఎర్రబెల్లి ప్రగతి, వింజమూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు పిలుపు:**

ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని అవినీతిని అరికట్టేందుకు ముందుకు రావాలని కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు.



# డిజిటల్ ఎక్స్‌పోర్ట్స్‌లో భారత్ టాప్!

**తెలంగాణ ముచ్చట్లు డెస్క్ :**

ప్రపంచంలోనే భారతదేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌లు ముందున్నాయి. అయితే డిజిటల్ ఎగుమతుల విషయంలో మాత్రం భారత్ నాలుగో స్థానంలో ఉంది. ఈ జాబితాలో భారత్ కంటే ముందు అమెరికా, బ్రిటన్, ఐర్లాండ్ ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రకారం.. భారతదేశం 2023లో 257 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ వస్తువులను ఎగుమతి చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

భారతదేశ డిజిటల్ ఎగుమతులు 2022 సంవత్సరంలో 17 శాతం పెరిగాయి. ఈ సమయంలో చైనా, జర్మనీల నుంచి ఎగుమతులు నాలుగు శాతం పెరిగినట్లు తెలుస్తుంది.. నాలుగేళ్లలో భారత్ ఎగుమతులు చాలా పెరిగాయి. గత రెండు దశాబ్దాల్లో డిజిటల్ డెలివరీ సేవలు గణనీయంగా పెరిగినట్లు సమాచారం. ప్రపంచ సేవల వాణిజ్యంలో దీని వాటా 20 శాతానికి చేరింది.

డిజిటల్‌గా పంపిణీ సేవల్లో, కంప్యూటర్ నెట్‌వర్క్‌ల ద్వారా వృత్తిపరమైన సేవలు అందించడం జరుగుతుంది. గతేడాది ప్రపంచవ్యాప్తంగా దాని ఎగుమతుల విలువ 4,251 బిలియన్ డాలర్లు. ఇందులో అమెరికా నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇది గతేడాది 649 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ డెలివరీ సేవలను ఎగుమతి చేసినట్లు సమాచారం. దీని తర్వాత యూకే నిలిచింది. యూకే డిజిటల్ డెలివరీ చేయబడిన సేవల ఎగుమతులు $438 బిలియన్లుగా ఉన్నాయి.

ఐర్లాండ్ $328 బిలియన్ల విలువైన డిజిటల్ డెలివరీ సేవలను ఎగుమతి చేసింది. ఈ జాబితాలో జర్మనీ 248 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో, 207 బిలియన్ డాలర్లతో చైనా ఆరో స్థానంలో నిలిచాయి. ఈ దేశాలతో పాటు నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, ఇటలీ, యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, లక్సెంబర్గ్, జపాన్, స్విట్జర్లాండ్, బెల్జియం, కెనడా, స్వీడన్, స్పెయిన్, ఇజ్రాయెల్ డిజిటల్ డెలివరీ అయిన సేవల ఎగుమతుల పరంగా మొదటి 20 దేశాలలో ఉన్నాయి.

నెదర్లాండ్స్ గతేడాది $194 బిలియన్ల విలువైన డిజిటల్ సేవలను ఎగుమతి చేయగా, సింగపూర్ $182 బిలియన్ల విలువైన డిజిటల్ డెలివరీ సేవలను ఎగుమతి చేసింది. ఫ్రాన్స్ $170 బిలియన్లు, లక్సెంబర్గ్ $122 బిలియన్లు, జపాన్ $116 బిలియన్లు, స్విట్జర్లాండ్ $111 బిలియన్ల విలువైన డిజిటల్ వస్తువులను ఎగుమతి చేసినట్లు సమాచారం.



# సిరియాలో అసద్ పాలన అంతం వెనుక 14 ఏళ్ల బాలుడి హస్తం..

**తెలంగాణ ముచ్చట్లు, సిరియా:**

సిరియాలో 50 ఏళ్ల పాటు సాగిన అసద్ కుటుంబ పాలన అంతమైంది. ఇస్లామిక్ తిరుగుబాటుదారులు ఆ దేశాన్ని స్వాధీనం చేసుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్‌అసద్ సిరియాను విడిచి పారిపోయారు. దాదాపు 13 ఏళ్ల క్రితం అసద్ కుటుంబ పాలనపై మొదలైన ఈ తిరుగుబాటు.. నియంతృత్వ పాలనను కూకటి వెళ్లతో పెకలించింది. ఈ తిరుగుబాటుకు బీజం నాటింది ఓ 14 ఏళ్ల బాలుడు అంటే ఆశ్చర్యం వేస్తోంది. అసలు సిరియాలో అంతర్యుద్ధం ఎలా మొదలైంది, అసద్ కుటుంబ పాలన ముగియడానికి గల కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఇక వివరాల్లోకి వెళ్తే.. 2010-11లో ట్యునీషియాలో ఓ చిరు వ్యాపారి మమ్మద్ బువాజీజీతో ఓ అధికారి దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఆ వ్యాపారి మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన తర్వాత ఆందోళనలు మొదలయ్యాయి. చివరికి ఇవి ఈజిప్ట్, యెమెన్, లిబియా వరకు విస్తరించి అక్కడి నియంతృత్వ పాలకులను వణికించాయి. అయితే సిరియాలో సున్నీల జనాభా ఎక్కువగా ఉంది. చాలాకాలంగా అసద్ కుటుంబమే ఆ దేశాన్ని పాలిస్తోంది. ఆ దేశ అధ్యక్షుడు హాఫీజ్ అల్‌అసద్ 2000లో మరణించడంతో లండన్ నుంచి తిరిగివచ్చిన బషర్ అల్‌అసద్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.

ఆ తర్వాత కొన్నేళ్ల పాటు కరవు నెలకొనడంతో 2011 నాటికి బషర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బషర్.. దేశవ్యాప్తంగా తన సైన్యం, పోలీసులను అప్రమత్తం చేశారు. ఎవరి నుంచైన చిన్న వ్యతిరేకత వచ్చిన ఉపేక్షించొద్దని ఆదేశించారు. అయితే 2011 ఫిబ్రవరి 26న దారా అనే నగరంలో 14 ఏళ్ల బాలుడు మౌవియా సియాస్నే.. పాఠశాల గోడపై 'ఎజాక్ ఎల్ దూర్ య డాక్టర్'(ఇప్పుడు నీ వంతు వచ్చింది డాక్టర్) అని పెద్ద అక్షరాలతో రాశాడు. వాస్తవానికి కంటి వైద్యుడైన బషర్‌ను సిరియాలో డాక్టర్ అని పిలుస్తుంటారు.

అయితే ఆ బాలుడు ఇలా పాఠశాల గోడపై రాసిన విషయం ప్రాంతీయ భద్రతాధికారి ఆతిఫ్ నజీబ్‌కు తెలిసింది. దీంతో అతడి ఆదేశాల మేరకు దాదాపు 20 వేల మంది పిల్లలను భద్రతా దళాలు బంధించి తీసుకెళ్లాయి. ఆ తర్వాత సిబ్బంది వాళ్లని చిత్రహింసలకు గురిచేశారు. తమ పిల్లలను విడిచిపెట్టాలని వారి కుటుంబ సభ్యులు ఎంత వేడుకున్నా కూడా దళాలు మాత్రం ఇందుకు అంగీకరించలేదు. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేశారు. ఆ తర్వాత ఈ ఆందోళనలు దేశం మొత్తం వ్యాపించడంతో చాలామంది ఆందోళనకారులను జైల్లో వేశారు. చివరికి పరిస్థితులు చేజారిపోతుండటంతో బషర్ అల్ అసద్ తరఫున వచ్చిన కొందరు దారాలోని పెద్దలను కలిసి పిల్లలను విడిపించారు. దాదాపు 26 రోజుల తర్వాత పిల్లలు ఈ నిర్బంధం నుంచి విడుదలయ్యారు.

ఆ తర్వాత పాలకులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయమని వాళ్లతో భద్రతా దళాలు సంతకాలు పెట్టించుకున్నాయి. ఇలా జరిగిన కొన్ని నెలలకు సిరియా సైన్యంలో చీలికలు ఏర్పడ్డాయి. 2011న ఫ్రీ సిరియా ఆర్మీ(ఎఫ్ఎస్ఏ)గా ఏర్పడి అసద్ కుటుంబంపై పోరాటానికి దిగాయి. ఇందులోకి ఐసిస్, జబాత్ అల్ నుస్రా, అల్‌ఖైదా, ఖుర్దు గ్రూపులు కూడా చొరబడ్డాయి. వీటికి తోడు అమెరికా, రష్యా, ఇరాన్, తుర్కియే, ఇజ్రాయెల్ దేశాలు ఈ అంతర్యుద్ధంలోకి చేరిపోయాయి. రష్యా, ఇరాన్‌ల సహకారంతో బషర్ అల్‌అసద్.. తిరుగుబాటుదారులను అణిచివేస్తూ వచ్చారు.

దీంతో కొన్నాళ్లపాటు తిరుగుబాటుదారులు ఇడ్లిబ్ ప్రాంతానికే పరిమితం అయ్యారు. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్, రష్యా బలహీనపడినట్లు అంచనాలు రావడంతో హెచ్‌టీఎస్(హయాత్ తహరీర్ అల్‌షామ్) మరికొన్ని గ్రూపులు కలిసి మెరుపు దాడులకు పాల్పడ్డాయి. చివరికీ బషర్ అసద్‌ను దేశం నుంచి తరిమేశాయి. గత 13 ఏళ్లుగా బషర్ పాలనకు వ్యతిరేకంగా కొనసాగిన ఆందోళనల్లో దాదాపు 5 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఎట్టకేలకు అసద్ కుటుంబ పాలన నుంచి సిరియా ప్రజలకు విముక్తి లభించింది.



# యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**జనగాం,తెలంగాణ ముచ్చట్లు:**

జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవలే నూతనంగా ఎన్నికైన బోనాసి క్రాంతిని పలువురు యువజన సంఘం నాయకులు జనగామ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడి నాయకత్వంలో యువజన కాంగ్రెస్ మరింత బలోపేతమవుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి (స్టేషన్ ఘన్పూర్), శాగంటి మణి (చిల్పూర్),జఫర్ ఘడ్ యువజన కాంగ్రెస్ నాయకులు డానియల్, ప్రతిష్, పాషా, ఉప్పుగంటి రజినీకర్ తదితరులు పాల్గొనారు.

# పార్లమెంటు సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు..!

**తెలంగాణ ముచ్చట్లు డెస్క్ :**




గత కొంతకాలంగా జమిలి ఎన్నికల అంశం దేశంలో చర్చనీయాంశమవుతోంది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సమావేశాల్లోనే లేదా వచ్చే సమావేశాల్లో జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే ఛాన్స్ ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత దీన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేయొచ్చని పేర్కొన్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించేలా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇటీవల సమర్పించిన రిపోర్టును కేంద్ర మంత్రివర్గం ఇటీవలే ఆమోదించింది. ఒకే దేశంఒకే ఎన్నికల విధానం అమలు చేయడం వల్ల ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని కోవింద్ కమిటీ వెల్లడించింది. ఆ తర్వాత ఇది వేగవంతమైన ఆర్థికాభివృద్ధికి దారితీస్తుందని చెప్పింది. ఇందుకోసం రాజ్యాంగ సవరణలను సైతం కమిటీ సిఫార్సు చేసింది. మరోవైపు జమిలి ఎన్నికల విషయంపై రాజకీయ పార్టీలు, పౌర సమాజం నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 30కి పైగా పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించగా.. కాంగ్రెస్‌తో పాటు మరో 15 పార్టీలు వ్యతిరేకించాయి. అయితే దేశంలో జమిలి ఎన్నికల విధానం అనేది ఆచరణాత్మకం కాదని కాంగ్రెస్ వాదిస్తోంది. తాము ఈ ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని తేల్చిచెప్పింది. ప్రజాస్వామ్య మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని మల్లికార్జున ఖర్గే ఖరాఖండీగా చెబుతున్నారు. మరీ ఈ జమిలి ఎన్నికల బిల్లు ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లోనే ప్రవేశపెడతారా ? లేదా వచ్చే సమావేశాల్లో ప్రవేశపెడతారా ? అనేదానిపై ఆసక్తి నెలకొంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
మంగళవారం 10 –12–2024


## వెల్టూర్ గ్రామానికి సర్పంచ్

# రిజర్వేషన్ దళితులకు కల్పించాలి

- 70 సంవత్సరాలుగా దళితులకు సర్పంచ్ పదవి అందని ద్రాక్ష
- జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేత
- వెల్టూర్ దళిత నాయకులు డిఎస్ మహేష్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**




వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి దాదాపు 70 సంవత్సరాలుగా దళితులకు సర్పంచ్ గా రిజర్వేషన్ కలిపించడం లేదని గ్రామానికి చెందిన దళిత నాయకులు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఎన్నికలు జరుగుతున్న గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదని అన్నారు.ఈ సందర్భంగా దళిత నాయకులు డీఎస్ మహేష్ మాట్లాడుతూ.. అధికారులు స్వార్థంతో కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల గ్రామానికి దళిత రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. గ్రామంలో దళితుల జనాభా అధికంగా ఉన్న సర్పంచ్ రిజర్వేషన్ అందని ద్రాక్ష గానే మిగులుతుంది. ఎన్నో సంవత్సరాల కల... ఎంతోమంది ఉన్నత విద్య అభ్యసించిన విద్యావంతులు ఉన్నటువంటి గ్రామంలో... రాజకీయంగా దళితులు ముందుకు వెళ్తారని దురుద్దేశంతోనే రాజకీయ అండదండలతో గ్రామానికి దళితులకు రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్నారని పలువురు దళిత నాయకులు మండిపడుతున్నారు. గ్రామంలో 500 దళిత ఓటర్లు ఉన్నారని, రాజ్యాంగంలో పొందపరిచిన రొటేషన్ పద్ధతి ప్రకారం వెల్టూర్ గ్రామానికి దళితులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వెల్టూరు గ్రామంలో లలిత సామాజిక వర్గంలో చాలామంది ఉన్నత విద్య ను అభ్యసించిన వారు ఉన్నారని, తద్వారా అలాంటివారికి రిజర్వేషన్ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళేందుకు.. కృషి చేస్తారని అన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో వెల్టూరు గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్(జనరల్) కల్పించాలని డిమాండ్ చేస్తూ దీనిపై ఎన్నికల కమిషన్ కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ మహేష్, మహీంద్రా, గుండెల ఆంజనేయులు, నాగభూషణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, రవి, కృష్ణయ్య, శ్రీనివాసులు, రవి, జనసేన మండల అధ్యక్షులు ఉత్తేజ్, తదితరులు పాల్గొన్నారు.




## యస్.బి.ఐ.టి. లో ఘనంగా మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి వ్యక్తి వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు వారు అభిప్రాయపడ్డారు. మేనేజ్ మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబందమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైకరి కలిగి ఉండాలని వారు సూచించారు. ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, హెచ్.ఆర్, మార్కెటింగ్ మరియు ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్టాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్ మరియు వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని వారు సూచించారు.తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, 'కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫీదును ఇస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్మెడల్ సాధించారని వారు గుర్తు చేసారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యమ్.బి.ఎ. విభాగ అధిపతి డా॥ పి. రామకృష్ణ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.






## సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి..

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు;**

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి కేక్ కట్ చేశారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చేలా సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా అన్నారు. ఆమె నిండు నూరేళ్లు.. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.

## తెలంగాణ దశను మార్చిన రోజు డిసెంబర్ 9

- కెసిఆర్ దీక్ష ఫలించిన రోజు డిసెంబర్ 9 - మాజీ ఎంపీ నామ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరున్నర దశాబ్దలుగా అనేక దశల్లో జరిగిన పోరాటంలో స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలని చేసిన ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు కెసిఆర్ దీక్షఫలించిన రోజు డిసెంబర్,9 అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నం సాకారం కోసం "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో మలి దశ ఉద్యమాన్ని కెసిఆర్ పతాక స్థాయిగా తీసుకువెళ్లిన్నారని నామ తెలిపారు. నాడు 15వ లోక్ సభ లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నా తాను పార్లమెంట్ లో జరిగిన బిఎసి మీటింగ్ లో తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని మాట్లాడటం జరిగిందన్నారు. దీక్ష పూనిన కెసిఆర్ నిమ్స్ హాస్పిటల్ లో చావు బతుకుల్లో వున్నారని బిఎసి మీటింగ్ లో ప్రస్తావించడంతో పాటు పార్లమెంట్ లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆ సమయంలో బీజేపీ తరుపున స్వర్గీయ సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ పార్టీ తరుపున పొన్నం ప్రభాకర్, టీడీపీ నుండి రమేష్ రాథోడ్ కూడా నాడు ఎంపీలు గా ఉన్నారన్నారు. వెనుకబడిన తెలంగాణ ప్రాంతం అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్రసాధన కోసం ఉద్యమించడం తో పాటు తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం గురించి పార్లమెంట్ లో మాట్లాడుతూ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టాలని నామ పార్లమెంట్ ను స్థంభింపజేసమన్నారు. అంతే కాకుండా నాడు స్పీకర్ ఫార్మాట్ లో తాను, కెసిఆర్ కూడా రాజీనామా పత్రం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉపందుకోవడంతో పాటు గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. తెలంగాణ బిల్లు లోక్ సభ లో ప్రవేశ పెట్టినప్పుడు తాను స్వరాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రైతు బిడ్డగా తొలి ఓటు వేయడం జరిగిందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ పోరాడడం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిండని, ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం మరువరాదన్నారు.



## మైనార్టీ రెసిడెన్షి యల్ పాఠశాలకు జే ఐ హెచ్ బెంచీల వితరణ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక జలగం నగర్ లోని రెసిడెన్షియల్ పాఠశాల ( బాలురు ) కు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సోమవారం మరమ్మత్తులు నిర్వహించిన 70 బెంచి లను వితరణ చేశారు. ఇటీవల మున్నేరుకు వచ్చిన వరద వల్ల పాఠశాలలో సామాగ్రి పూర్తిగా దెబ్బతింది. వరదలతో విద్యార్థులు కూర్చునే బెంచిలు కూడా దెబ్బతిన్నాయి. కాగా , పాఠశాలకు సందర్శనకు వచ్చి , పరిస్థితులను పరిశీలించిన జమాతే ఇస్లామి హింద్ నాయకులు బెంచిలు దెబ్బతినడంతో విద్యార్థులు నేలపైనే కూర్చుని ఉండటం , అలాగే పాఠాలు వింటుండటం గమనించారు. దీనితో చలించిన జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మరమ్మతులకు హామీ ఇచ్చారు. 16 వేల రూపాయల వ్యయంతో 70 బెంచిలకూ మరమ్మత్తులు తలపెట్టి , పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ , ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ , వార్డెన్ మహమ్మద్ రఫీ , ఆఫీస్ సబార్డినేట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ ఎంపీల వినతి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడంతో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## తోటి స్నేహితురాలుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి ఉన్నత పాఠశాల 1998 99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలి కళ్యాణి గారికి ఆర్థిక సహాయం అందించారు. కళ్యాణి భర్త వేణుగోపాల్ నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తోటి తెలుసుకున్న స్నేహితులు సోమవారం వారి స్వగ్రామం గద్వాల మండలం మెల్ల చెరువు గ్రామానికి వెళ్లి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించి 56000/రూపాయల ఆర్థిక సహాయం అందించి వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం స్నేహితులు మాట్లాడుతూ... ఒక వ్యక్తికి, కుటుంబానికి కష్టం వచ్చిందంటే ఓదార్పు ఎంతో అవసరమని అన్నారు. స్నేహితురాలి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకొని పూర్వ విద్యార్థుల అందరం కలిసి వారికి ఓదార్పు అందించమని తెలిపారు.







## హోటల్స్ బార్ యాజమాన్యులకు పోలీసుల కౌన్సిలింగ్

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని హోటల్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్లకు సోమవారం మడికొండ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ కిషన్ కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఉన్నతాధికారుల సూచన మేరకు హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్ లో ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం రాత్రి పదిన్నర గంటల లోపు మూసివేయాలని నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చంద్రుగొండ మండలం బీఆర్ఎస్ నాయకుడు దారా రత్నాకర్ రావు కుమార్తె వివాహ రిసెప్షన్ ఆదివారం హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ వేడుకకు పలువురు జిల్లా నాయకులు, ప్రముఖులు, స్నేహితులు, బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కాలేశ్వరం వంశీనాథ్

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**



ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ ఎన్నికలలో కాజీపేట 41 డివిజన్ యూత్ అధ్యక్షుడిగా కాలేశ్వరం వంశీనాథ్ ఘనవిజయం సాధించాడు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి వంశీనాథ్ ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ సందర్భంగా వంశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జెండా పట్టిన ప్రతి కార్యకర్తలకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు .గత నెల రోజులుగా కొనసాగుతున్న తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వంశీనాథ్ గతంలో డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం తన ఎన్నికకు ఎంతో తోడైందని అన్నారు . ఈ ఎన్నికల నన్ను ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయకుమార్, సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు, అనుబంధ సంఘాల సోషల్ మీడియా వారియర్స్ కు మహిళా నాయకులకు ప్రత్యేకంగా వంశీనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్,
తెలంగాణ ముచ్చట్లు:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వర రావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లో 9 ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని, తన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:


ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఈ సూచనలు చేశారు.కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై 88 అర్జీలను సమర్పించారు. వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా వ్యవహరించాలని వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ మరియు పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణతో పాటు ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## స్టేషన్ పెండ్యాల వద్ద గంజాయి పట్టివేత

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:

స్టేషన్ పెండ్యాల రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ధర్మసాగర్ పోలీసులు గంజాయి పట్టుకున్నారు. ధర్మసాగర్ ఎస్ఐ నరసింహారావు తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా, మునిగాల మనోహర్ (23) అనే వ్యక్తి అనుమానాస్పదంగా సంచితో తిరుగుతూ కనిపించాడు. అతనిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా, సంచిలో సుమారు 700 గ్రాముల గంజాయి ఉన్నట్లు తేలింది.పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిపై విచారణ చేపడుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని నిషేధిత పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



## వందేళ్లయినా చెక్కుచెదరని గంధర్వమహల్

తెలంగాణ ముచ్చట్లు :

రాజులు, జమీందారులు పోయారు. రాజ్యాలు పోయాయి.కానీ వారు నిర్మించిన కట్టడాలు మాత్రం చరిత్రకు సజీవ సాక్ష్యంలా నిలుస్తున్నాయి. 100 ఏళ్లు అవుతున్నా నేటికి చెక్కుచెదరకుండా 25కు పైగా గదులతో టేకు స్తంభాలు, పురాతన వస్తువులు, అలనాటి విద్యుద్దీపాలతో కూడిన భవనం ఇప్పుడు పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. దానిపేరే గంధర్వ మహల్. ఇంతకీ దీనిని ఎవరు నిర్మించారు? మరి ఆ భవనం విశేషాలేంటో ఓసారి చూద్దామా?

నూరేళ్లయినా వన్నె తరగని గంధర్వమహల్ : ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలోని 100 ఏళ్ల కాలం నాటి గంధర్వమహల్ ఇప్పటికీ వన్నె తగ్గకుండా కాంతులీనుతోంది. ఈ మహల్ ఉత్తర భారత నిర్మాణ శైలిని పోలి ఉంటుంది. దీన్ని 50 సెంట్ల విస్తీర్ణంలో అప్పటి జమీందారు గొడవర్తి నాగేశ్వరరావు అభిరుచికి ప్రతీకగా నిర్మించారు. 1918లో ఈ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టి 1924లో పూర్తి చేశారు. గానుగ సున్నం, కోడిగుడ్ల సొనతో తయారు చేసిన మిశ్రమంతో ఈ మహల్‌ను నిర్మించడం వల్ల నేటికీ చెక్కుచెదరలేదు.

**టేకు స్తంభాలతో అందమైన నిర్మాణం**

మహల్‌లో 25కు పైగా గదులు : ఇందులో 25కు పైగా గదులు ఉన్నాయి. ఇక్కడి సెంట్రల్ హాల్‌లోని పియానోకు 1885లో లండన్‌లో నిర్వహించినటువంటి పురావస్తు ఎగ్జిబిషన్‌లో రజత పతకం దక్కింది. భవనానికి 100 ఏళ్లు పూర్తి కాగా, మరమ్మతులు చేయించి చేయించి ముస్తాబు చేయించారు. తాతయ్య జ్ఞాపకాలకు గుర్తుగా పురాతన సంపదను కాపాడతామని గొడవర్తి నాగేశ్వరరావు మనవడు శ్రీరాములు చెబుతున్నారు.

## మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వలేము

- సుప్రీంకోర్టు

తెలంగాణ ముచ్చట్లు, బెంగాల్:


మతం బట్టి రిజర్వేషన్లు ఇవ్వలేమని...ఓబీసీని రద్దు చేస్తూ కోలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనికి సంబంధించిన పిటిషన్ ఈరోజు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. దీనిపై విచారణ చేసిన ధర్మాసనం కోలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. మతాల ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇవ్వలేము అంటూ తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మతాల ఆధారంగా ఇవ్వలేదని...వెనుకబాటుతనం ఆధారంగా ఇస్తున్నారని జస్టిస్ గవాయ్ చెప్పారు. ఈ విచారణలో పశ్చిమబెంగాల్ తరుపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదిస్తే... ప్రతివాదుల తరుపున మర సీనియర్ న్యాయవాది సీఎస్ పట్వాలియా వాదించారు.

ఓబీసీ వర్గీకరణలను కోలకత్తా హైకోర్టు రద్దు చేసింది. దీనిపై న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ..77 కమ్యూనిటీల వర్గీకరణ, ఎక్కువగా ముస్లిం మతానికి చెందినవి. ఇవన్నీ వర్గాల వెనుకబాటు ప్రాతిపదికన మంజూరు చేయబడిందని సమర్పించారు. పశ్చిమ బెంగాల్ లో 27 28% మైనారిటీ జనాభా ఉందని ఆయన స్పష్టం చేశారు. రంగనాథ్ కమిషన్ ముస్లింలకు 10% రిజర్వేషన్లు సిఫార్సు చేసింది. అలాగే హిందువులలో 66 సంఘాలను వెనుకబడిన వర్గాలుగా వర్గీకరించారు. అప్పుడు ముస్లింలకు రిజర్వేషన్ల కోసం ఏం చేయాలనే ప్రశ్న తలెత్తింది. అందువల్ల రంగనాథ్ కమిషన్.. ముస్లింలలోని 76 కమ్యూనిటీలను వెనుకబడిన తరగతులుగా వర్గీకరించి, రిజర్వేషన్ లిస్టో చేర్చిందని చెప్పారు. కానీ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కొట్టివేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై ఆధారపడి కోలకత్తా హైకోర్టు కూడా ఈ కేసును కొట్టివేసిందని సిబల్ తెలిపారు. దీనికే జస్టస్ గవాయి...రిజర్వేషన్లు మతాల ఆధారంగా కాదు అంటూ వ్యాఖ్యానించారు. యితే కపిల్ సిబాల్ కూడా మతం ఆధారంగా చేయాలని తామూ కోరడం లేదని...వెనుకబాటుతనం ఆధారంగానే అన్ని వర్గాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. దీనికి ప్రతివాదుల తరపు సీనియర్ న్యాయవాది పిఎస్ పట్వాలియా మాట్లాడుతూ ఎలాంటి డేటా లేదా సర్వే లేకుండానే రిజర్వేషన్లు ఇచ్చారని, వెనుకబడిన తరగతుల కమిషన్‌ను దాటవేస్తూ రాష్ట్ర వాదనలను తిప్పికొట్టారు.

# ధాన్యం కొనుగోలు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి
- కొనిజర్లలోని ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్,
తెలంగాణ ముచ్చట్లు:





ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కొణిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 19 వేల మంది రైతుల నుంచి లక్షా 19 వేల 952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, లక్షా 18 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని అన్నారు. జిల్లాలో మొత్తం 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొరకు గోడౌన్ స్థలం అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర క్రింద మొత్తం 278 కోట్ల 29 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 181 కోట్లు 83 లక్షలు చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఖమ్మం జిల్లాలో సన్న రకం వడ్లు పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద ఇప్పటి వరకు 38 కోట్ల 84 లక్షలు జమ చేశామని అదనపు కలెక్టర్ అన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి వివరాలు రికార్డులో నమోదు చేస్తూ పకడ్బందీగా నిర్వహణ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా

ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బి. ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాజిపేట్ సమస్యలపై కేంద్రప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు అనేక సార్లు అన్ని వర్గాల ప్రజలతో ఎన్నో ఉద్యమాలు చేసి సాధించాకున్న తరుణంలో ఈ పార్లమెంట్ సమావేశాలలోనే విధి విధానాలు ప్రకటించాలని, అలాగే కాజీపేట జంక్షన్ ను డివిజన్ గా ప్రకటించాలని, రైల్వే స్ట్రీట్ వెండర్స్ కు స్టేషన్ ముందు స్థలం లో దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయాలి అలాగే రైల్వే స్టేడియంలో బస్టాండ్ స్థలాన్ని కేటాయించాలి, బోడగుట్ట ప్రజలకు ఫుటోవర్ బ్రిడ్జినిర్మించాలని ఆయన కోరారు కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 60 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ఈ పార్లమెంట్ సమావేశంలో ప్రకటించాలని లేని పక్షంలో అన్ని వర్గాల ప్రజలతో గల్లీ నుండి ఢిల్లీ దాక పోరాటంను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ , శిరుమల్ల దశరథం , 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజ్ , కోండ్ర శంకర్ సుంచు అశోక్, బరిగేల వినయ్, ఎండి అఫ్జల్, ఎండి హుస్సేన్, రాబర్ట్ జోసఫ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమందడిలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

- పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బిఆర్ఎస్ పార్టీతో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు..తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా నిండైన తెలంగాణ తల్లి రూపానే తమమదిలో పెట్టుకున్నారు, ప్రపంచంలో పూలను దేవతగా పూజించే సంస్కృతి మన తెలంగాణలోనే ఉంది అలాంటి బతుకమ్మను కూడా తెలంగాణ తల్లి నుండి వేరు చేశారు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లినీ మార్చింది, తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తీసివేసింది,కారణం ఏంటంటే బిఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేయాలన్న కుట్రనే దీనికి కారణం అని తెలుస్తుంది...ప్రభుత్వం మారితే తెలంగాణ తల్లిని మార్చాలా? తెలంగాణ తల్లి రూపాన్ని తెలంగాణ ప్రజలు తమ మనస్సులో పెట్టుకున్నారు,ఎవరైనా ఏదైనా మారుస్తారు కానీ తల్లిని మార్చడం ఏంటని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు..సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి సూచనలమేరకు. ఈ రోజు కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్,పెద్దమందడి గ్రామ అధ్యక్షులు సేనపతి,ఉపాధ్యక్షులు జంగం రమేష్ ,మాజీ ఎంపీపీ దయాకర్,జగన్మోహన్ రెడ్డి,శివరెడ్డి, మల్లక్ సురేష్ కుమార్,మండల అధికార ప్రతినిధి సింగిరెడ్డి కురుమూర్తి,గొంది రఘు వర్ధన్ రెడ్డి,పురుషోత్తంరెడ్డి, గొంది రఘువర్ధన్ రెడ్డి,పల్లె రాములు,కడుకుంట్ల సత్యం,కొత్త వెంకటన్న ,ఆంజనేయులు,గొల్ల మొగిలయ్య ,కొత్త ఆంజనేయులు,కొమ్ము విష్ణు ,సింగిరెడ్డి రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దమందడిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:

ప్రతి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెంటన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను, రైతు రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కొమ్ము వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు న్యాయవాది త్రినాథ్, గట్టు మన్నెం, సూర్య రవి, ముప్పూరి సురేష్, రాఘవేంద్ర, కొండా రవీందర్ రెడ్డి, గట్టు రాజు రఘువర్ధన్ రెడ్డి, పుల్లన్న యాదవ్, పల్లె సత్యనారాయణ, నందిమల్ల కురుమన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతబడి నెపంతో 110 మంది వృద్ధుల ఊచకోత

మెక్సికో తెలంగాణ ముచ్చట్లు



చేతబడి చేసి తన బిడ్డను అనారోగ్యం పాల్జేశారన్న అనుమానంతో హైతీలోని నేర సామ్రాజ్యానికి చెందిన ఓ ముఠా నాయకుడు రాజధాని సిటి సోలీల్‌లోని మురికివాడలో నివసించే దాదాపు 110 మంది వృద్ధులను గత వారాంతంలో హతమార్చినట్లు జాతీయ మానవ హక్కుల రక్షణ వ్యవస్థ(ఆర్ఎన్‌డీడీహెచ్) వెల్లడించింది. మృతులందరూ 60 ఏళ్లు పైబడినవారేనని హక్కుల సంస్థ పేర్కొంది. తన బిడ్డ అనారోగ్యానికి గురికావడంతో వార్ఫ్ జెరెమీ అనే గ్యాంగుకు చెందిన నాయకుడు మోనెల్ మికనో ఫెలిక్స్ ఈ ఊచకోతకు ఆదేశించినట్లు సంస్థ వివరించింది. మురికివాడకు చెందిన వృద్ధులు చేసిన చేతబడి వల్లే బిడ్డకు హాని జరిగిందని వూడో పూజారి ఆరోపించడంతో ఫెలిక్స్ ఈ దారుణానికి పాల్పడినట్లు హక్కుల సంస్థ పేర్కొంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# తెలంగాణ చిహ్నాలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారు

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**


రాష్ట్ర చిహ్నాలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడివేస్తున్నారని ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రచయితల సంఘం (తెరసం) పదేళ్ల సాహిత్య సభలు రెండో రోజు నిర్వహించారు. 'తెలంగాణ అస్తిత్వ సాహిత్యంవర్తమాన సందర్భం' అంశంపై సిధారెడ్డి మాట్లాడుతూ సర్వమతాల సహజీవనానికి గుర్తుగా ఉన్న కాకతీయ తోరణం, సామరస్యానికి ప్రతీక అయిన చార్మినార్, పాలపిట్ట, జమ్మి చెట్టే కాకుండా తెలంగాణ తల్లి చేతిలో రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా ఉన్న బతుకమ్మను కూడా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిని తెలంగాణ సంస్కృతిపై దాడిగా పేర్కొన్నారు. తెలంగాణ తల్లిని ఉద్యమకాలంలో నిర్మించుకున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రూపుదిద్దుకున్నది కాదన్నారు. చిహ్నాల తొలగింపును, అభయహస్తం ముద్రలో ఉన్న తెలంగాణ తల్లిని తాము ఆహ్వానించడం లేదని స్పష్టం చేశారు. ఉద్యమ పార్టీగా అవతరించిన తెలంగాణ రాష్ట్ర సమితి పేరు మార్చుకుని కనుమరుగై పోయి ఉద్యమ పోరాట పటిమను కోల్పోయిందని అన్నారు. వ్యతిరేకించిన వారే మెల్లగా చేరారు: తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని, స్వరాష్ట్ర సాధనను వ్యతిరేకించిన వారే రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వంలో చేరి చక్కగా అధికారాన్ని అనుభవించారని సిధారెడ్డి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వంలో కూడా తెలంగాణ సంస్కృతి అంశంలో చర్చ జరిగినప్పుడు కవులంతా స్పందించారని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన రాజకీయ పార్టీ కూడా ఆ తెలంగాణ చైతన్యాన్ని కోల్పోయిందని నిర్మోహమాటంగా తెలిపారు. భారత రాష్ట్ర సమితిగా మారి తెలంగాణ చైతన్యాన్ని, సంస్కృతిని వదులుకుందని అన్నారు. ఈ మార్పులన్ని సంభవిస్తున్నపుడు కేవలం తెలంగాణ రచయితల సంఘం మాత్రమే ఈ గడ్డ చైతన్యాన్ని కలిగి ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో తెరసం అధ్యక్షుడు డా.నాళేశ్వరం శంకరం, సాహితీవేత్తలు పరాకుంశం వేణుగోపాలస్వామి, నిఖిలేశ్వర్, కవులు కందుకూరి శ్రీరాములు, డా.వి.శంకర్, ఘనపురం దేవేందర్, కొత్త అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎంతో పాటు అందరం నెలలో ఒకరోజు హాస్టళ్లలో పర్యటిస్తాం

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**



నెలలో ఒకరోజు వసతిగృహాలకు వెళ్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాటు అందరం వెళ్తామని స్పష్టం చేశారు. ఈ నెల 15, 16వ తేదీల్లో అన్ని హాస్టల్స్ సందర్శిస్తామని అక్కడే భోజనం చేస్తామని వివరించారు. మొదటి రోజున సీఎం రేవంత్ రెడ్డి, తనతోపాటు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ నాయకులు, అధికారులు అంతా ఉంటారని వివరించారు. ఇవాళ అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

ఈ సమయంలోనే గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం సరిగా ఉండటం లేదన్న వార్తలపై ఆయన స్పందించారు. ఇక నుంచి తాము నెలలో ఒకరోజు హాస్టళ్లకు వెళ్లి పరిశీలిస్తామన్నారు. విద్యార్థులతో కలిసి భోజన చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. హాస్టళ్లలో వసతులు మెరుగుపరుస్తామని, వసతులు మెరుగుకు రూ. 5 వేల కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. గత పదేళ్లలో డైట్ ఛార్జీలు పెంచలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు.

బ్రాహ్మణ వెల్లమ్ ప్రాజెక్టు కోసం కోమటిరెడ్డి 2004 నుంచి పోరాడుతున్నారని, ఇప్పుడు నిధులు ఇచ్చి పూర్తి చేసినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వైఎస్ఆర్‌తో కొట్లాడి కోమటిరెడ్డి ప్రాజెక్టు మంజూరు చేపించుకున్నారని నల్గొండ జిల్లాలో కూడా గోదావరి తరహాలో నీళ్లు పారబోతున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా నల్గొండ జిల్లా భూమి ధరలు భారీగా పెరగబోతున్నాయన్నారు.

మరోవైపు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పుట్టినరోజున అసెంబ్లీకి వచ్చి ఆమెకు కృతజ్ఞతలు కూడా తెలపలేరా అని బీఆర్ఎస్ నాయకులను రహదారులు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చాక 14 మంది కేసీఆర్ కుటుంబం తోసహా వెళ్లి సోనియా కాళ్లు మొక్కి గ్రూప్ ఫోటో దిగిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. అసెంబ్లీలో తెలంగాణ ఇచ్చిన దేవత అని, సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ రాదు అని అన్న కేసీఆర్ ఈరోజు అసెంబ్లీకి ఎందుకు రాలేదని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంపై బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతికత లేదని ఎద్దేవా చేశారు.



# రెండు రోజుల్లో మోస్తరు వాన

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలో దక్షిన, నైరుతి దిశల నుంచి వీస్తున్న కింది స్థాయి గాలుల ప్రభావంతో రాబోయే 2రోజులు గ్రేటర్‌లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా, సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 29.4, కనిష్ఠం 21.5 డిగ్రీలు, గాలిలో తేమ 77 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును చూసి ప్రయాణికులంతా షాక్

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

బస్సుకు ముందు భాగంలో అద్దం లేకుండా ప్రయాణికులను తీసుకువెళ్లామని ప్రయత్నించిన బిఎస్ఆర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ప్రయాణికులంతా అడ్డుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్‌కు ప్రయాణికులను తీసుకువెళ్తోంది. టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు బస్సుకు ముందు అద్దం లేకపోవడంతో ఇదేంటని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులను ప్రశ్నించారు.

అయితే అద్దం లేదని ప్రశ్నించిన ప్రయాణికులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ డ్రైవర్ గొడవకు దిగడంతో ప్రయాణికులు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సులో ప్రయాణం చెయ్యలేమని చెప్పిన కొందరు ప్రయాణికులకు డబ్బులు తిరిగి ఇవ్వగా ఇంకొందరిని పాల్వంచలోకి వెళ్లగానే వేరే బస్సు ఎక్కిస్తామని చెప్పి తీసుకెళ్లారు.అధిక ఛార్జీలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రతిరోజు రాత్రి ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు హైదరాబాద్‌కు నడుపుతున్నారు. ఆర్టీసీ బస్ ఛార్జీ రూ. 500 నుంచి రూ. 800 వరకు ఉండగా, ప్రైవేట్ బస్సుల్లో ఛార్జీలు రూ. 1000 నుంచి రూ. 2వేల వరకు వసూలు చేస్తున్నారు. శని, ఆదివారాల్లో మరి అధికంగా టికెట్ల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కానీ సరైన సదుపాయాలు, అనుమతులు లేకుండా బస్సులు నడుపుతున్నారని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుపై ప్రయాణికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టికెట్లు ముందుగా బుక్ చేసుకున్న ప్రయాణికులు భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరే బస్సు ఎక్కడానికి వచ్చారు. ముందు అద్దం లేకపోవడంతో ఒక్కసారిగా బస్సును చూసి భయాందోళనలకు గురయ్యారు. ఇలా ఉంటే ఎలా ప్రయాణం చేయాలని ప్రశ్నించిన ప్రయాణికులపై డ్రైవర్ గొడవకు దిగాడు. వెంటనే ప్రయాణికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్కువ ధరలకు సురక్షితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ ప్రైవేట్ బస్సుల దందా భద్రాచలంలో జోరుగా సాగుతుందని, కొంతమంది అనుమతులు లేని బస్సులతో వ్యాపారం చేస్తున్నారని వాటిని ఆపివేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియామకం

**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**

సంజయ్ మల్హోత్రాను రిజర్వ్ బ్యాంక్ 26వ గవర్నర్‌గా కేంద్రం నియమించింది. ఆయన ఇప్పటి వరకు రెవెన్యూ కార్యదర్శిగా సేవలందించారు. మల్హోత్రా నియామకాన్ని నియామకాల క్యాబినెట్ కమిటీ ఖరారు చేసింది. మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారి. ఈ నెల 11 నుంచి మూడేళ్లపాటు సంజయ్ మల్హోత్రా పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం డిసెంబర్ 10 ముగియడం వల్ల తదుపరి గవర్నర్‌ను కేంద్రం నియమిచింది. `కాగా, 2018లో ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన శక్తికాంత దాస్ పదవీ కాలం 2021లోనే ముగియగా కేంద్రం మరో మూడు సంవత్సరాలు పొడిగించింది. ఈ గడువు కూడా డిసెంబర్ 10తో ముగియనుండడం వల్ల కొత్త గవర్నర్‌ను నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం అమెరికాలోని ప్రిన్‌స్టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. విద్యుత్, ఆర్థిక, పన్నులు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మైన్స్ తదితర రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించారు సంజయ్ మల్హోత్రా. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పన్నుల విషయంలో, ఆర్థిక, ట్యాక్సేషన్‌లో అపారమైన అనుభవం కలిగిన సంజయ్ మల్హోత్రా, ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన విధాన రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు.

# లేడీస్‌కు గుడ్‌న్యూస్ 'ఎల్ఐసీ బీమా సఖి' అయ్యే ఛాన్స్

**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**

దేశంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా పదో తరగతి చదివిన మహిళలు కూడా మంచి ఆదాయాన్ని సంపాదించవచ్చు. ఆ పథకం పేరే 'బీమా సఖి యోజన'. ఈ స్కీమ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ హరియాణాలోని పానీపత్‌లో సోమవారం ప్రారంభించారు. ఈ క్రమంలో ఎల్ఐసీ 'బీమా సఖి యోజన' ద్వారా ఉద్యోగం పొందడానికి గల విద్యార్హత, వయోపరిమితి, సాలరీ తదితర వివరాలు తెలుసుకుందాం.

**పది చదివితే చాలు!**

ఎల్ఐసీ 'బీమా సఖి యోజన' ద్వారా రాబోయే మూడేళ్లలో 2 లక్షల మంది మహిళా బీమా ఏజెంట్లను నియమించాలన్నది ప్రణాళిక. పదో తరగతి ఉత్తీర్ణులైన 1870 ఏళ్ల వయసు గల మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి ఈ స్కీమ్‌ను ఎల్ఐసీ తీసుకొచ్చింది. మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడం, ఆర్థిక అక్షరాస్యత, బీమాపై అవగాహనను కల్పించడమే ఈ పథకం ప్రాథమిక లక్ష్యం.

**మూడేళ్లు శిక్షణ, స్టైఫండ్**

బీమా సఖులుగా నియమితులైన మహిళలకు బీమా రంగంలో శిక్షణ ఇచ్చి ఎల్ఐసీ ఏజెంట్లుగా నియమించుకుంటారు. ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడం సహా ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. బీమా సఖీలకు మొదటి మూడేళ్లు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఆ సమయంలో నెలవారీ స్టైఫండ్‌ను కూడా ఇస్తారు. మొదటి ఏడాది నెలకు రూ.7,000, రెండో ఏట రూ.6,000, మూడో ఏడాది రూ.5,000 పొందొచ్చు. అలాగే బీమా శాఖలు కూడా వారికి బెనిఫిట్స్ అందిస్తాయి.

**ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు అవకాశాలు!**

మూడేళ్ల శిక్షణ తర్వాత బీమా సఖులు ఎల్ఐసీ ఏజెంట్లుగా పనిచేయవచ్చు. అలాగే గ్రాడ్యుయేట్ స్థాయి బీమా సఖీలు ఎల్ఐసీలో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా కూడా అవకాశం పొందుతారు. 18 70 ఏళ్ల మధ్య వయసున్నవారు బీమా సఖి ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు కనీస విద్యార్హత పదో తరగతి.

**'డబుల్ ఇంజిన్ సర్కార్- రెట్టింపు వేగంతో పని'**

హరియాణాలోని పానీపత్‌లో 'బీమా సఖి యోజన' ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. హరియాణాలో డబుల్ ఇంజిన్ సర్కార్ రెట్టింపు వేగంతో పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. బీమా సఖి యోజన అందరికీ బీమా లక్ష్యాన్ని చేరుకోవడానికి సాయపడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 1.15 కోట్ల మంది మహిళలు లఖ్ పతి దీదీలు అయ్యారని, ఆ సంఖ్య 3 కోట్లకు చేరుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# అయ్యప్ప భక్తులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**



శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు శుభవార్త. భక్తుల రద్దీ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటికే పలు నడుపుతున్న దక్షిమ మధ్య రైల్వే తాజాగా జనవరిలో ప్రత్యేకంగా 34 అదనపు సర్వీసులు నడపాలని నిర్ణయించింది. మౌలాలి టూ కొట్టాయం, హైదారాబాద్ నుంచి కొట్టాయం, కాచిగూడ నుంచి కొట్టాయం, కొట్టాయం టూ సికింద్రాబాద్, మౌలాలి నుంచి కొల్లం మధ్య జనవరి నుంచి ఫిబ్రవరి 1వరకు ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి.

**శబరిమలలో నయా రూల్- ఇక అవన్నీ బ్యాన్- భక్తులు ఇది తెలుసుకోవాల్సిందే!**

హైదరాబాద్ కొట్టాయం సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (07065/07066) బేగంపేట, వికారాబాద్, తాండూరు నుంచి సేలం, లింగంపల్లి, శంకర్‌పల్లి, సులేహల్లి, యాద్గిర్, కృష్ణ, రాయ్‌చూరు, మంత్రాలయం నుంచి ఆదోని, గుంతకల్, గుత్తి, యర్రగుంట్ల, కడప మీదుగా రాజంపేట, రేణిగుంట మీదుగా ఈరోడ్ కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, , తిరుప్పూర్ నుంచి కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిశ్శూర్, అలువ చేరుకుని ఎర్నాకుళం టౌన్ స్టేషన్ల మీదుగా మంగళ, బుధవారాల్లో మొత్తంగా ఎనిమిది సార్లు నడవనున్నాయి.


మౌలాలికొట్టాయం సికింద్రాబాద్ (07167/07168) ప్రత్యేక రైళ్లు చర్లపల్లి, నల్గొండ నుంచి మిర్యాలగూడ, నడికుడి మీదుగా పిడుగురాళ్ల, సత్తెనపల్లి నుంచి గుంటూరు వెళ్లి అక్కడి నుంచి తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరుకు చేరుకుని అక్కడి నుంచి గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం నుంచి ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్ మీదుగా వెళ్లి పాలక్కడ్, త్రిశ్శూర్, ఎర్నాకుళం, ఎట్టుమానూర్, అలువ స్టేషన్ల మీదుగా శుక్ర, శనివారాల్లో సర్వీసులందించనున్నాయి.

మౌలాలికొట్టాయం సికింద్రాబాద్ (07167/07168) ప్రత్యేక రైళ్లు చర్లపల్లి నుంచి నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి మీదుగా వెళ్లి గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్ నుంచి పాలక్కడ్, త్రిశ్శూర్, అలువ, ఎర్నాకుళంకు చేరుకుని ఎట్టుమానూర్ స్టేషన్ల మీదుగా శుక్ర, శనివారాల్లో రైళ్లు సర్వీసు అందించనున్నాయి.

కాచిగూడ కొట్టాయం కాచిగూడ (071/07170) ప్రత్యేక రైళ్లు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాలక్కడ్ నుంచి త్రిశ్శూరు, అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్ స్టేషన్ల మీదుగా ఆది, సోమ వారాల్లో రాకపోకలు సాగించనున్నాయి..మౌలాలికొల్లం మౌలాలి (07170/07172) ప్రత్యేక రైళ్లు భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట చేరుకుని అక్కడి నుంచి జోలార్‌పెట్టై, కాట్పాడి, సేలం అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్‌కు చేరుకుని అక్కడి నుంచి అందులోనే కొట్టాయం, చెంగనస్సేరి, తిరువల్ల, , ఈరోడ్, తిరుప్పూర్, పొడనూరు నుంచి పాలక్కాడ్, త్రిశ్శూరు, చెంగన్నూర్, కాయంకుళం స్టేషన్ల మీదుగా శని, సోమవారాల్లో రాకపోకలు కొనసాగించనుంది. ఈ రైళ్లలో ఏసీ బోగీలతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు సైతం ఉంటాయని ద.మ.రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వివరించారు.

# అసద్‌ను పడగొట్టింది ఒకప్పటి అల్‌ఖైదా ఉగ్రవాదే

**సిరియా, తెలంగాణ ముచ్చట్లు:**



పశ్చిమాసియా దేశమైన సిరియాలో దాదాపు ఐదున్నర దశాబ్దాలుగా సాగుతున్న అసద్ కుటుంబ పాలనకు ఎట్టకేలకు తెరపడింది. అందుకు కారణమైన తిరుగుబాటు దళాలకు నేతృత్వం వహించినదే హయాత్ హయాత్ తహరీర్ అల్‌షామ్ (హెచ్‌టీఎస్) సంస్థ. ఇప్పుడు ఈ సంస్థ అధినేత అబూ మహమ్మద్ అల్‌జులానీ ప్రస్థానం అందరిలో ఆసక్తితో పాటు, గుబులూ రేకెత్తిస్తోంది. కారణం ఈ హెచ్‌టీఎస్ నేత ఒకప్పడు అల్‌ఖైదా ఉగ్రవాది కావడమే.

**9/11 దాడులే స్ఫూర్తి**

సౌదీ అరేబియాలో జన్మించిన 41 ఏళ్ల అల్‌జులానీ మూలాలు అల్‌ఖైదా ఉగ్రసంస్థలో ఉన్నాయి. తండ్రి పెట్రోలియం ఇంజినీర్. జులానీ చిన్నతనంలో అతడి కుటుంబం సిరియాలోని డమాస్కస్ సమీపంలో స్థిరపడింది. అమెరికాపై జరిగిన 9/11 దాడులు జులానీని ఉగ్రవాదంవైపు మళ్లేలా చేశాయి. 2003లో జులానీ ఇరాక్ వెళ్లి అల్‌ఖైదాలో చేరాడు.

**ఐదేళ్లు అమెరికా జైల్లోనే**

అనతికాలంలోనే జులానీ అల్‌ఖైదాలో పేరు తెచ్చుకున్నాడు. అయితే 2006 ఇరాక్‌లోని అమెరికా దళాలు అతడిని అరెస్టు చేశాయి. ఐదేళ్ల జైలు శిక్షను అనుభవించి బయటకొచ్చాడు. అనంతరం జులానీకి అల్‌ఖైదా కీలక బాధ్యతలు అప్పగించింది. సిరియాలో ఆల్‌ఖైదా అనుబంధ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో జులానీ, అల్ నుస్రా ఫ్రంట్‌ను ఏర్పాటు చేశాడు.

**ఐసిల్‌తోనూ అనుబంధం**

సిరియాలో 'అల్ నుస్రా ఫ్రంట్' కార్యకలాపాల విస్తరణలో అల్‌జులానీ కీలక పాత్ర పోషించాడు. అప్పుడే ఆయనకు ఇస్లామిక్ స్టేట్ ఇన్ ఇరాక్ (ఐఎస్ఐ) అధినేత అబూ బకర్ అల్ బాగ్దాదితో సంబంధాలు ఏర్పాడ్డాయి. ఈ ఐఎస్ఐ తర్వాత ఐసిల్‌గా మారింది. 2013లో అబూ బకర్ అల్‌ఖైదాతో సంబంధాలు తెంచుకున్నాడు. దీంతో అల్‌జులానీ మళ్లీ తన విధేయతను ఆల్‌ఖైదాకు ప్రకటించాడు.

**అల్‌ఖైదాతో కటీఫ్**

2013లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సిరియాలో పాలన ఇస్లామిక్ చట్టాల ప్రకారం జరగాలని జులానీ పేర్కొనడం గమనార్హం. 2016లో తన గ్రూపు పేరు జబాత్ ఫతే అల్‌షామ్‌గా మార్చాడు. 2017లో అన్ని గ్రూపులను కలిపి హయాత్ తహరీర్ అల్‌షామ్ (హెచ్‌టీఎస్)ను ఏర్పాటు చేశాడు. నియంత అసద్ పాలన నుంచి సిరియాను విముక్తి చేయడమే హెచ్‌టీఎస్ లక్ష్యమని ప్రకటించాడు.

**హెచ్‌టీఎస్ నిషేధిత ఉగ్రసంస్థ**

హెచ్‌టీఎస్‌ను అమెరికా, తుర్కియే సహా పలు పశ్చిమదేశాలు ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. ఐరాస కూడా ఉగ్రసంస్థల జాబితాలో చేర్చింది. ఆసక్తికరమేంటంటే హెచ్‌టీఎస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించిన తుర్కియే ఇప్పుడు అల్ జులానీకి అండగా నిలిచింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ప్రారంభించిన ప్రాజెక్టులన్నీ మా హయాంలోనివే..

**నల్లగొండ,తెలంగాణ ముచ్చట్లు**

'దామరచర్లలో ప్రారంభం చేసిన యాదాద్రి పవర్ ప్లాంట్, నల్లగొండలో ప్రారంభించిన మెడికల్ కళాశాల బీఆర్ఎస్ సర్కార్ నిధులతో చేపట్టినవే. మాజీ సీఎం కేసీఆర్ చలువతోనే ఈ రెండు ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయి. ప్రారంభం చేసి మేమే చేశామని గొప్పలు చెప్పడం కాదు.. అసలు ఏడాది కాలంలో రేవంత్ ఈ జిల్లాకు ఇచ్చిన నిధులేమిటి? నల్లగొండకు వచ్చి ఒక్క శంకుస్థాపన కూడా చేయకుండా మా ప్రాజెక్టులు ప్రారంభం చేసి పోయాడే తప్ప ఒక్క రూపాయి ఇచ్చాడా?' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



సీఎం రాక కోసం అయిన ఖర్చు అయినా నిధుల రూపంలో జిల్లాకు తేకపోవటంతో ప్రజలు నవ్వుకుంటున్నట్లు తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు 7500మెగావాట్ల విద్యుత్ తెలంగాణలో ఉంటే 2027 నాటికి 24వేల మెగావాట్లు కావాలనే ఆలోచనతో దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తే అందులో 800మెగావాట్లు అందుబాటులోకి వచ్చిందని, ఇది కేసీఆర్ ముందుచూపే తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలనతోనే తెలంగాణ ఆగమైందని, దాన్ని గాడిలో పెట్టడానికే కేసీఆర్ ఎంతో కష్టపడాల్సి వచ్చిందని, దాన్ని తిరిగి ఈ ఏడాదిలోనే నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ ఇచ్చి రైతాంగాన్ని ఎంతో గొప్పగా ముందు వరుసలోకి తీసుకొస్తే రాష్ట్రంలో రుణమాఫీ పేరుతో రూ.30వేల కోట్లు ఎగ్గొట్టి రూ.12వేల కోట్లు మాత్రమే కాంగ్రెస్ చేసిందని, ప్రతి గ్రామంలో 30 నుంచి 35శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ అయిందని, త్వరలో ఆధారాలతో నిరూపిస్తానని చెప్పారు. జిల్లాలకు వస్తే కేసీఆర్ ఏదో ఒక వరం ఇస్తాడని ప్రజలు అంతా నమ్మేవారని, ఇవ్వాళ రేవంత్ ఎక్కడికి వచ్చినా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిత్యం బీఆర్ఎస్ వాళ్లను తిడుతూ మూడు తిట్లు.. ఆరు శాపనార్థాలతో వెళ్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేసి అందులో ఐదు వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, దాన్ని కప్పి పుచ్చి కేసీఆర్ హయాంలో వేసిన నోటిఫికేషన్లు కూడా తమ ఖాతాలో వేసుకొని తామే 55వేల ఉద్యోగాలు ఇచ్చామంటే నిరుద్యోగులు నవ్వుకుంటున్నారని విమర్శించారు.

**మూసీ ప్రక్షాళనకు నడుం కట్టిందే మేము...**

మూసీ వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని, మురికి నీరు తాగాల్సి వస్తుందని నాడు కేటీఆర్‌తో చర్చించి 2వేల ఎమ్ఎల్‌డీ సామర్థ్యంతో 32 ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేయడం మొదలు పెట్టింది బీఆర్ఎస్ హయాంలోనేని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. దుశ్చర్ల సత్య నారాయణ చేసిన పోరాటం కేటీఆర్‌కు వివరించి, నిధులు తీసుకొచ్చి శుద్ధి చేశామని, మూసీ ప్రక్షాళనను ప్రారంభించిందే తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు తప్పనిసరిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలతో నల్లగొండను తడిపిందే బీఆర్ఎస్ సర్కారేనని, కాళేశ్వరంతో ఈ జిల్లాలో వేల ఎకరాలు సాగులోకి వచ్చిందని తెలిపారు. పదేండ్లల్లో రాష్ట్రంలో రెండున్న కోట్ల ఎకరాల్లో సాగు జరిగినందునే 3లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 40లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడి వచ్చినట్లు చెప్పారు.

**చేసిన ప్రాజెక్టుకే మరోసారి ట్రయల్ రన్**

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ట్రయల్ రన్ గత మే నెలలోనే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే హోదాలో చేస్తే దాన్ని మళ్లీ సీఎంతో ట్రయల్ రన్ చేయించడం హాస్యాస్పదంగా ఉందని జగదీశ్‌రెడ్డి అన్నారు. తాము శంకుస్థాపన చేసిన పనులు తమ హయాంలోనే 90శాతం పూర్తి కాగా, వాటిని ఇప్పుడు మీరు ప్రారంభించి తమ ప్రాజెక్టులు అని చెప్పుకోవడం సిగ్గుగా ఉందని తెలిపారు. జిల్లాలో ఒక్క ప్రాజెక్టుకు అయినా ఈ ఏడాది కాలంలో ఒక్క శంకుస్థాపన చేశారా అని మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌ను ప్రశ్నించారు. అప్పట్లో ట్రయల్ రన్ చేయగానే కేటీఆర్, హరీశ్‌రావులకు కోమటిరెడ్డి సైతం కృతజ్ఞతలు చెప్పిన విషయం మర్చిపోయినట్లు ఉందని అన్నారు. ట్రయల్ రన్ చేసిన దాన్ని చేయడం కాదు, ఆ ప్రాజెక్టు కింద ఇంకా సాగు పెంచడానికి అదనపు నిధులు తెస్తే రైతులు హర్షిస్తారు తప్ప, చేసిన దాన్నే చేస్తే ఎవరూ నమ్మరని సూచించారు. ఇక ఎస్ఎల్‌బీసీ ఆలస్యం కావడానికి ఎవరు కారకులో, ద్రోహి ఎవరో, ఆ ప్రాజెక్టును ఆగం చేసిన దొంగ ఎవరో త్వరలో బయట పెడుతానని తెలిపారు.

**ఇద్దరి మంత్రుల మోసాలు బయటపెడుతా..**

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క శంకుస్థాపన కూడా చేయకుండా సొంత లాభం కోసం ఇద్దరు మంత్రులు పని చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. నిత్యం మోసాలతో పాలన చేస్తున్న ఇద్దరు మంత్రులు ఎవరి దగ్గర ఏం తీసుకున్నారో, వారిని ఎలా మోసం చేస్తున్నారో చిట్టా మొత్తం తన దగ్గర ఉందని, త్వరలోనే వారి మోసాలు బయట పెడుతామని మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌ను దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేశారు. జిల్లాలో త్వరలో మీ బాధిత సంఘాలు ఏర్పాటు అవుతాయ ని, ఇక మీ మోసాలు బయటపడే సమ యం వచ్చిందన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం అనేది ఆనాడు అనేక మంది మేధావులు, కవులు, శిల్పులు, తెలంగాణ ఉద్యమకారులు తమ తల్లి ఎలా ఉండాలో అనేది నిర్ణయించి రూపొందించారని, ఇవ్వాళా రేవంత్ సర్కారు తయారు చేసిన రూపం తెలంగాణ తల్లిది కాద ని, కాంగ్రెస్ తల్లిది అని అన్నారు. కాంగ్రె స్ తల్లిని తమ కాంగ్రెస్ కార్యాలయాల్లో పెట్టుకోవాలని, కానీ సచివాలయంలో పెడితే అంగీకరించేది లేదని చెప్పారు. ఈ సమావేశంలో నల్లగొండ మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కూ సుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, నాయకులు మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, బోనగిరి దేవేందర్, కరీం పాష, మాలె శరణ్యారెడ్డి, ఐతగోని యాదయ్య, మారగోని గణేశ్, అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ రెడ్డి, కొండూరు సత్యనారాయణ, లొడంగి గోవర్ధన్ పాల్గొన్నారు.





# ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్ తీసుకుంటున్నారా? ఈ 5 విషయాలు తెలుసుకోవడం మస్ట్!

**తెలంగాణ ముచ్చట్లు**

ఆర్థిక అవసరాలు ఎప్పుడు, ఏ విధంగా వస్తాయో చెప్పలేము. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసరంగా డబ్బులు కావాల్సి ఉంటుంది. ఇళ్లు, పొలాలు, బంగారం లాంటివి తనఖా పెట్టి డబ్బులు తీసుకోవచ్చు. కానీ ఈ రుణాలు మంజూరు కావడానికి కాస్త సమయం పడుతుంది. ఒక వేళ ఇలాంటి స్థిరాస్తులు లేకపోతే రుణం పొందడం కష్టమవుతుంది. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు కూడా ఏదో ఒక హామీ లేకుండా అప్పు ఇవ్వరు. పైగా అధిక వడ్డీ వసూలు చేస్తారు.

ఇలాంటి పరిస్థితుల్లో అందరికీ గుర్తొచ్చేవి వ్యక్తిగత రుణాలు. వీటికి ఎలాంటి హామీ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. పైగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు విధించే వడ్డీ కంటే, బ్యాంకులు విధించే వడ్డీ చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ఇన్‌స్టెంట్ పర్సనల్ తీసుకునేందుకు మొగ్గు చూపుతారు. అయితే ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్లు అసురక్షితమైనవి. తక్కువ డాక్యుమెంటేషన్‌తో ఈ లోన్లు నిమిషాలు లేదా గంటల వ్యవధిలోనే అప్రూవల్ అయిపోతాయి. దీంతో మీ అవసరం కోసం త్వరగా నిధులను పొందొచ్చు. ఈ క్రమంలో ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్ అప్రూవల్ ఈజీగా, వేగంగా పూర్తయ్యేందుకు పాటించాల్సిన చిట్కాలు ఏంటో తెలుసుకుందాం.

**లోన్ అమౌంట్, కాల వ్యవధి**

ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్ కోసం అప్లై చేసే ముందు మీకు అవసరమైన నగదు మొత్తాన్ని అంచనా వేసుకోండి. ఆ మొత్తం మీ ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యానికి అనుగుణంగా ఉందో లేదో సరిచూసుకోండి. అలాగే లోన్ కాలవ్యవధిని పరిశీలించాలి. ఎందుకంటే సుదీర్ఘ కాలవ్యవధికి లోన్ తీసుకుంటే నెలవారీ ఈఎంఐ భారం తగ్గినా, అసలుపై అధిక వడ్డీ పడిపోతుంది.

**ఆదాయ వనరు**

స్థిరమైన ఆదాయం లేదా ఉపాధి ఉన్నవారికి ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్లు ఇచ్చేందుకు చాలా రుణ సంస్థలు మొగ్గు చూపుతాయి. లోన్ ఇచ్చే సంస్థలు రుణగ్రహీత ఉద్యోగి అయితే అతడి నెలవారీ ఆదాయాన్ని పరిశీలిస్తాయి. స్వయం ఉపాధి రుణగ్రహీతలకు ఐటీ రిటర్న్‌ల ద్వారా స్థిరమైన ఆదాయాల రుజువును అందించమని కోరవచ్చు.

**క్రెడిట్ స్కోర్**

తక్షణ పర్సనల్ లోన్‌ను అప్రూవల్ చేసేటప్పుడు రుణదాతలు ముఖ్యంగా రుణగ్రహీత క్రెడిట్ స్కోరును పరిశీలిస్తారు. క్రెడిట్ స్కోర్‌ను బట్టి మీరు తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించగలరా? లేదా? అనే విషయాన్ని తెలుసుకుంటారు. అందుకే మంచి క్రెడిట్ స్కోర్‌ను మెయింటెన్ చేయండి. అందుకు సకాలంలో బిల్లు చెల్లించడం, తక్కువ క్రెడిట్ వినియోగ నిష్పత్తి కలిగి ఉండడం వంటివాటిని పాటించండి.

**తక్కువ డాక్యుమెంటేషన్**

వ్యక్తిగత రుణంతో పోలిస్తే ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్ పొందడానికి ఎక్కువ డాక్యుమెంట్స్ అవసరం లేదు. అడ్రస్ ప్రూఫ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఐటెండెటీ ప్రూఫ్ మొదలైన నిర్దిష్ట పత్రాలను సిద్ధంగా ఉంటే చాలు. లోన్ ఆమోదంలో జాప్యాన్ని నివారించడానికి ఈ పత్రాలన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలి.

**ఈఎంఐ కాలిక్యులేటర్**

చాలా మంది ఇన్‌స్టెంట్ పర్సనల్ లోన్‌ను ఈఎంఐ రూపంలో చెల్లిస్తుంటారు. అయితే లోన్ తీసుకునేందుకు ముందే మీరు నెలవారీ చెల్లించాల్సిన మొత్తం ఎంతో ఈఎంఐ కాలిక్యులేటర్‌ను ఉపయోగించి లెక్కించండి. దీంతో మీరు తీసుకునే లోన్ మొత్తానికి నెలకు ఎంత ఈఎంఐ కట్టాలో తెలిసిపోతుంది.





# దూకుడు మీదున్న ఎయిర్ ఇండియా మరో 100 విమానాల కొనుగోలుకు ఎయిర్‌బస్‌తో డీల్

**తెలంగాణ ముచ్చట్లు**

టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా దూకుడు మీద ఉంది. మరిన్ని కొత్త విమానాలను కొనుగోలు చేస్తోంది. యూరప్‌నకు చెందిన విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు మరో వంద విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపింది. ఇందులో 10 వైడ్‌బాడీ ఏ350 విమానాలు ఉన్నాయి. 90 నారోబాడీ ఏ320 తరగతికి చెందిన విమానాలు ఉన్నాయి. గతేడాది ఎయిర్‌బస్, బోయింగ్‌కు కలిపి 470 విమానాల కోసం చేసిన ఆర్డర్ ఇచ్చింది. ఇప్పుడు చేసిన 100 విమానాల ఆర్డర్ దానికి అదనం.

విమానాల కొనుగోలుతో పాటు ఏ350 విమాన విడిభాగాలు, నిర్వహణ కోసం ఎయిర్‌బస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు టాటా గ్రూపు వెల్లడించింది. 2023లో ఎయిర్ ఇండియా సంస్థ ఎయిర్‌బస్ నుంచి 250 విమానాలకు ఆర్డర్ పెట్టింది. అదే సమయంలో 220 విమానాల కొనుగోలు కోసం బోయింగ్‌తోనూ ఒప్పందం కుదుర్చుకుంది. తాజాగా ఎయిర్‌బస్‌తో గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని మరింత విస్తరిస్తూ మొత్తం 350 విమానాల కొనుగోలుకు డీల్ కుదుర్చుకుంది ఎయిర్ ఇండియా.

ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ వెల్లడించారు. భారత్‌లో మౌలిక సదుపాయాలు మెరుగవుతున్నాయని, ఇక్కడి యువత విదేశాలకు వెళ్లడం పెరిగిందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 470 విమానాల ఆర్డర్‌ను విస్తరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. భారత్ సహా ప్రపంచ నలుమూలాల ఎయిర్ ఇండియా సేవలను విస్తరించడం వల్ల పాటు ప్రయాణికులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

# బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

# ఉత్తమ్.. పద్మావతి దంపతుల నిబద్ధతను వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

**కోదాడ, తెలంగాణ ముచ్చట్లు**

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి నిబద్ధతను సంవత్సర కాలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలు వెక్కిరిస్తున్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడలోని ఆయన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫిబ్రవరిలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటి వరకు పనులు షురూ కాలేదన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన సహచర మంత్రులతో కలిసి తిరగడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోదాడ నియోజకవర్గానికి పదేండ్లు ఉత్తమ్, ఐదేండ్ల పాటు ఆయన సతీమణి పద్మావతి చేసిన అభివృద్ధి శూన్యమని, వాళ్ల హయాంలో కోదాడ మురికి కూపంగా మారిందని తెలిపారు. కోదాడలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డు వైడెంగ్ పనులు తన హయాంలోనే జరిగాయన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాలకే బోనస్ అని వ్యవసాయ శాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరి ధాన్యానికి బోనస్ పేరు మీద ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఆయకట్టు కింద పండిన ధాన్యాన్ని ఈ ప్రాంతంలో మిల్లర్లు ఉండబట్టి కొనుగోలు చేశారే తప్ప ప్రభుత్వం ఘనత ఏదీ లేదని చెప్పారు. కౌలు రైతులను ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మిస్తే దాన్ని ప్రారంభించి తామే





చేసినట్లు ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. గ్రామాల్లో అపరిశుభ్రత పెరిగిపోయిందని, గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రజాధనాన్ని దుర్వినియో గం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి తెచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోదాడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నయీం, మండలాధ్యక్షులు నర్సిరెడ్డి, నాయకులు భట్టు శివాజీనాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేశ్‌నాయుడు, నాగిరెడ్డి, పిట్టల భాగ్యమ్మ, సుందర్‌బాబు, రాంబాబుగౌడ్, రాజేశ్, అప్పారావు, పూర్ణచంద్రరావు, రమేశ్, ఏడుకొండలు, యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా పని చేయాలి

**నీలగిరి తెలంగాణ ముచ్చట్లు**

ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలని నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. ఇటీవల ఎంపికై జిల్లాకు వచ్చిన 192 పురుష, 99 మహిళ కానిస్టేబుళ్లకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖ ఎంతో ఉన్నతమైందని, ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలంటే అది పోలీస్ శాఖ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శిక్షణలో తెలిపిన విధంగా నియమ నిబంధనలు పాటిస్తూ అధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**


జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వినతిపత్రాలు స్వీకరించారు. మొత్తం 35 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులకు బదిలీ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.



# గంజాయి పట్టివేత.. ఆరుగురు అరెస్ట్

**మోతె,తెలంగాణ ముచ్చట్లు**

గంజాయి విక్రయిస్తున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన సుభాశ్ హంతాల అనే గంజాయి విక్రేతకు నెల రోజుల క్రితం అరకు వెళ్తుండగా రైలులో బత్తుల హరీశ్, బత్తుల విరాట్ అనే ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు పరిచయమయ్యారు. అప్పటి నుంచి ముగ్గురు కలిసి గంజాయి విక్రయిస్తున్నారు. ఈ నెల 5న హరీశ్, విరాట్ కలిసి సుభాష్‌కు ఫోన్ చేసి గంజాయి కావాలని, ఖమ్మం తీసుకురావాలని చెప్పారు. దీంతో సుభాశ్ 8వ తేదీన గంజాయితో ఖమ్మం వచ్చాడు. విరాట్, హరీశ్‌తో పాటు షేక్ హుస్సేన్ బాషా అనే మరో వ్యక్తి సుభాష్‌ను కలిసి గంజాయితో రెండు బైక్‌లపై మామిళ్లగూడెం గ్రామ శివారులోని సింగరేణి టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత హరీశ్, విరాట్ కలిసి తమకు పరిచయస్థులైన గంజాయి సేవించే వెలుగు జయసింహ, దోసపాటి కల్యాణ్‌రామ్, పగడాల ఉదయ్‌కుమార్‌రెడ్డి, వెలుగు ఆనంద్, కొండా ఉదయ్‌ను టోల్‌ప్లాజా వద్ద గల ఓ వెంచర్‌కు పిలిచారు. అప్పటికే సమాచారం అందుకున్న మోతె పోలీసులు దాడులు నిర్వహించి సుభాష్, హరీశ్, విరాట్, జయసింహ, కల్యాణ్‌రామ్, ఉదయ్‌కుమార్‌రెడ్డిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా ముగ్గురు మైనర్లని ఎస్ఐ తెలిపారు. నిందితుల నుంచి 1.640 కిలోల గంజాయిని, ఐదు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



# 70వ వసంతంలోకి ఆధునిక దేవాలయం

**నందికొండ, తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు అన్నపూర్ణగా విరాజిల్లుతూ, ఆధునిక దేవాలయంగా పేరొందిన నాగార్జునసాగర్ ఆనకట్టకు శంకుస్థాపన చేసి నేటికి 69 వసంతాలు పూర్తి చేసుకొని 70వ వసంతంలోకి చేరింది. రైతులు కరువుతో విలవిలాడుతున్న సమయంలో ముక్త్యాల కోట రాజైన రాజా రామగోపాల్ కృష్ణ మహేశ్వరప్రసాద్ ఆలోచనతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి బీజం పడింది. 1955 డిసెంబర్ 10న ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్టు నిర్మాణానికి నందికొండలోని పైలాన్‌కాలనీలో పిల్లర్‌తో శంకుస్థాపన చేశారు. నాగార్జునసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్ట్‌ను వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రథమ స్థానం కల్పిస్తూ పెద్దవూర మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో నందికొండ గ్రామం వద్ద కృష్ణానదిపైన నిర్మించారు.

ప్రపంచంలోనే రాతి ఆనకట్టల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిస్థానం. 1955 నుంచి 1967 వరకు దాదాపు 12 సంవత్సరాలపాటు పూర్తిగా స్వదేశీయ ఇంజినీర్ల పరిజ్ఞానంతో, లక్షలాది మంది కూలీల మానవశక్తితో నిర్మాణం చేశారు. 11,70,000 వరద నీటిని ప్రధాన డ్యామ్ దిగువ భాగంలో 1540 అడుగుల నిడివి గల జల ప్రవాహిత (స్పిల్‌వే) మీదుగా విడుదల చేసే విధంగా 26 రేడియల్ క్రస్ట్ గేట్లను ఏర్పాటు చేశారు. కుడి కాల్వ ద్వారా 11,74,874 ఎకరాలకు, ఎడమ కాల్వ ద్వారా 10,37,796 ఎకరాలకు నీరు అందించేలా కాల్వలను నిర్మించారు. ఎడమ కాల్వ, కుడి కాల్వ వద్ద, ప్రధాన డ్యామ్ దిగువన జలవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి 1.63లక్షల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా డ్యామ్‌ను నిర్మించారు. డ్యామ్ పూర్తి స్థాయిలో నిండితే ఆయకట్టు పరిధిలో రెండు సీజన్‌లో పంటలు పుష్కలంగా పండుతున్నాయి. నల్లగొండ, ఖమ్మం, గుంటూరు, ప్రకాశం, కృష్ణ జిల్లాలకు సాగునీటితోపాటు హైదరాబాద్‌కు ఇక్కడి నుంచే తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ఏడాది డ్యామ్ పుష్కలంగా నీరు ఉండడంతో తాగు, సాగుకు నీటికి సమస్య లేదని అధికారులు చెబుతున్నారు.

# క్యాంపు కార్యాలయంలోకి రాని ఎమ్మెల్యే సామేల్

**తుంగతుర్తి,తెలంగాణ ముచ్చట్లు**

ప్రజలకు అందుబాటులో ఉండడానికి, పరిపాలనా సౌలభ్యం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మించింది. ఒక్కో భవనానికి రూ.కోటి వెచ్చించింది. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని గత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఎన్నికలకు ముందు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రభుత్వంతోపాటు ఎమ్మెల్యే మారడంతో ప్రసుత్త ఎమ్మెల్యే మందుల సామేలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని వినియోగించుకోవడం లేదు. భవనం ఖాళీగా ఉండడంతో చెత్తా చెదారం చేరుకుంటున్నది. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కృషి చేయాలని, ప్రజాధనం వృథా చేయొద్దని పలువురు కోరుతున్నారు. క్యాంపు కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి నియోజకవర్గ కేంద్రంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఉండడం లేదు. ఏ ప్రభుత్వం కట్టినా స్థానిన ఎమ్మెల్యే అందులో ఉండాలి. ఇందులో ఎమ్మెల్యే ఉంటే నియోజకవర్గ ప్రజలు, అధికారులకు అందుబాటులో ఉండొచ్చు. వెంటనే కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
మంగళవారం 10 –12–2024





## ఆ ప్రాజెక్ట్ భవితవ్యం బాలయ్య చేతిలోనే ఉందా?

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ హీరోగా తెరంగేట్రం చేస్తున్న సంగతి తెలిసిందే. 'హను-మాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ చేతుల మీదుగా నటసింహం వారసుడి ఎంట్రీ ఉంటుందని ప్రకటించారు. మోక్షు పుట్టినరోజు సందర్భంగా ఓ స్టైలిష్ పోస్టర్ ను కూడా విడుదల చేసారు. 'సింబా వస్తున్నాడు' అంటూ దర్శకుడు అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ వచ్చాడు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని భావిస్తుండగా.. అసలు ఈ సినిమా ఉంటుందో లేదో అనే రూమర్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ప్రశాంత్ వర్మ - మోక్షజ్ఞ సినిమాని డిసెంబర్ 4వ తేదీనే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించాలని అనుకున్నారు. దీనికి బాలయ్యే ముహూర్తం నిర్ణయించారట. అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు కానీ, అనివార్య కారణాల వల్ల ముందుగా అనుకున్న తేదీకి ఈ చిత్రానికి క్లాప్ కొట్టలేకపోయారు. దీంతో ఈ సినిమా అటకెక్కిందనే ప్రచారం మొదలైంది. ఈ మూవీకి ఆదిలోనే ఫుల్ స్టాప్ పడిందని కొందరు కామెంట్స్ చేస్తుంటే, కచ్చితంగా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఈ సినిమా ఉంటుందా లేదా? అనే చర్చలు జరుగుతున్నాయి.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగానే నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ ప్రాజెక్ట్ ప్లాన్ చేయబడింది. మోక్షుని దృష్టిలో పెట్టుకునే ప్రశాంత్ ఈ కథను సిద్ధం చేశారట. అంతేకాదు బాలకృష్ణ కోసం ఓ స్పెషల్ క్యారెక్టర్ ను కూడా డిజైన్ చేశాడట. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయని అంటున్నారు. ఓపెనింగ్ కోసం గ్రాండ్ గా ఏర్పాట్లు చేయగా.. సడన్‌గా ముహూర్తం కాన్సిల్ అయ్యింది. దీంతో చిత్ర బృందం విలువైన సమయం, డబ్బు వృధా అయ్యాయి. అయితే హీరోకి ఒంట్లో బాగా లేకపోవడం వల్లనే ఈ సినిమా ప్రారంభోత్సవం వాయిదా పడిందని బాలయ్య తెలిపారు.ఇటీవల కాకినాడలో ఓ ఆభరణాల షోరూం ఓపెనింగ్ లో పాల్గొన్న బాలకృష్ణ.. ఈ సందర్భంగా మోక్షజ్ఞ సినిమాపై క్లారిటీ ఇచ్చారు. రెండు రోజులుగా కుమారుడికి ఒంట్లో బాగాలేదని, అయినా సరే కొబ్బరికాయ కొడదామని అనుకున్నామని, కానీ ముందు రోజు రాత్రి ఫ్లూ ఎక్కువ అవ్వడంతో ఓపెనింగ్ పోస్ట్ పోన్ చేశామని తెలిపారు. ఏది జరిగినా అంతా మన మంచికే అనుకోవాలని అన్నారు. మోక్షజ్ఞకి ప్రజల ఆశీస్సులు, అభిమానుల సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. బాలయ్య చెప్పిన తర్వాత కూడా ఈ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిందనే గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి.

## చీర కట్టులో నా సామిరంగ..!



కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ క్రేజీ బాయ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. కన్నడ సినిమాల్లో ఎక్కువగా నటించిన ఈ అమ్మడు తమిళ్‌లో మొదటి సారి పట్టతు ఆసరన్‌లో నటించింది. 2022లో వచ్చిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడంలో దక్కిన స్టార్‌డం నేపథ్యంలో తమిళ్, తెలుగు సినిమా ఇండస్ట్రీల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన సమయంలో మంచి హీరోయిన్‌గా పేరు దక్కించుకుంటుందని, వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ అంతా భావించారు.తెలుగులో ఈఅమ్మడు నటించిన నాగార్జున 'నా సామిరంగ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యింది. అందుకే ఈ అమ్మడు మళ్లీ టాలీవుడ్‌లో కనిపించడం లేదు. కొన్ని సినిమా ఆఫర్లు వచ్చినా చిన్నా చితకా అనే ఉద్దేశ్యంతో తిరస్కరించిందని సమాచారం అందుతోంది. స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కోసం ఆషికా ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఇతర భాషల్లో రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది. ఇటీవల ఈ అమ్మడు షేర్ చేసిన సముద్రంపై షికారు ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.ఇప్పుడు చీర కట్టులో ఈ అమ్మడి యొక్క ఫోటో షూట్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఆషికాకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర తీసే విధంగా ఈ అమ్మడి యొక్క చీర కట్టు ఫోటోలు ఉన్నాయి. చీర కట్టులో నడుము నాభి అందం చూపిస్తే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ ఆషికా నడుము కనిపించకుండానే, నాభి చూపించకుండానే వైరల్ అవుతోంది. కలర్‌ఫుల్ చీర కట్టుతో ఈ అమ్మడు ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈమె అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. తెలుగులో మొదటి సినిమా నిరాశ పరచడంతో కనిపించకుండా పోయిన ఆషికా రంగనాథ్‌ను ప్రేక్షకులు మళ్లీ చూడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగులో ఈమెకు యంగ్ స్టార్ హీరోల సరసన ఆఫర్లు వస్తే చూడాలని, ఆమె ప్రతిభ, అందం ఆ సినిమాల్లో చూడాలని ఆశ పడుతున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి కన్నడం, తమిళ్ సినిమాల్లో మాత్రమే నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.





## డబ్ల్యూటీసీ ఫైనల్‌కు 'ఒక్క' అడుగు దూరంలో దక్షిణాఫ్రికా.. మరి భారత్ సంగతేంటి?

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రేసు రసవత్తరంగా మారింది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకున్న సౌతాఫ్రికా (63.33 శాతం) డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. సౌతాఫ్రికా మరొక మ్యాచ్‌లో విజయం సాధిస్తే ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంటుంది. ఈ నెలఖరులో సౌతాఫ్రికా, పాకిస్థాన్ మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. సఫారీల జట్టు టాప్‌లోకి రావడంతో ఆసీస్ (60.71) రెండో స్థానానికి పడిపోయింది. టీమ్‌ఇండియా (57.29) మూడో ప్లేస్‌లో ఉంది. ఒక విధంగా సౌతాఫ్రికా టాప్‌లోకి రావడంతో భారత్‌కు కలిసొచ్చే అంశమే. ఎందుకుంటే ఫైనల్ రేసులో శ్రీలంక (45.45) వెనకబడింది. ఇప్పుడు ప్రధాన పోటీలో ఉన్న మూడు జట్ల మధ్యే ఉంది.టీమ్‌ఇండియా ఫైనల్ చేరాలంటే సమీకరణాలు ఇలా

మూడోసారి ఫైనల్ చేరాలన్న టీమ్‌ఇండియా కల నెరవేరాలంటే.. ఆస్ట్రేలియాతో మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒక్కటి ఓడినా పరిస్థితి క్లిష్టంగా మారుతుంది. అప్పుడు సౌతాఫ్రికా, పాకిస్థాన్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఆసీస్‌తో సిరీస్‌ను భారత్ 3-2తో గెలిచినా 64.05 శాతంతో ఫైనల్‌కు వెళుతుంది. టీమ్‌ఇండియా 3-1తో కైవసం చేసుకుంటే 60.52 శాతం సాధిస్తుంది. అప్పుడు ఆసీస్.. శ్రీలంకతో మిగిలిన రెండు టెస్టుల్లో గెలిచినా భారత్‌ను అధిగమించదు. ఆసీస్‌తో సిరీస్ 2-2తో డ్రా అయితే మాత్రం భారత్ ఫైనల్ అవకాశాలు తగ్గుతాయి. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయి శ్రీలంకపై ఆసీస్ 2-0తో గెలిస్తే టీమ్‌ఇండియా రేసు నుంచి నిష్క్రమిస్తుంది. ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-2 లేదా 3-1తో గెలిస్తేనే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫైనల్‌కు చేరుతుంది. ఒక మ్యాచ్ డ్రా అయినా కూడా అవకాశాలుంటాయి. కానీ, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓడిపోతే మాత్రం భారత్ ఫైనల్ అవకాశాలు గల్లంతయినట్లే.



## 'నీకు పిచ్చి పట్టిందా..?' సిరాజ్‌పై విరుచుకుపడ్డ భారత మాజీ క్రికెటర్

అడిలైడ్ వేదికగా ఆసీస్, భారత్ మధ్య జరిగిన టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా ట్రావిస్ హెడ్ - మహ్మద్ సిరాజ్ మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. హెడ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాక సిరాజ్ సంబరాలు చేసుకుంటూ బయటికి వెళ్లిపో అంటూ సైగలు చేశాడు. అయితే, సునాయసంగా సెంచరీ బాదిన హెడ్‌తో భారత పేసర్ వ్యవహరించిన తీరును ఆసీస్ మాజీ క్రికెటర్లతోపాటు కొంతమంది భారత మాజీ ఆటగాళ్లు తప్పుబడుతున్నారు. ట్రావిస్ హె తో సిరాజ్ అలా చేయకుండా ఉంటే బాగుండేదని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. తాజాగా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ సిరాజ్ వ్యవహరించిన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'సిరాజ్.. నీకు పిచ్చి పట్టిందా?' అంటూ ఘాటుగా విమర్శించాడు. గులాబి బంతితో జరిగిన మ్యాచ్‌లో 141 బంతుల్లో 140 పరుగులు చేసిన హెడ్‌తో మాటల యుద్ధానికి దిగడానికి బదులు అభినందించి ఉండాల్సిందని శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు.'అతను (హెడ్) నిర్దాక్షిణ్యంగా ఆడాడు. సిరాజ్.. నీకు బుర్ర పనిచేస్తుందా? నువ్వేం చేస్తున్నావు? నీకు పిచ్చి పట్టిందా? హెడ్ నీ బౌలింగ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు బాదాడు. అతను సునాయసంగా 140 పరుగులు సాధించాడు. ఔటైన తర్వాత అభినందించాల్సింది. దీన్ని స్లెడ్జింగ్ అంటారా? ఇది పనికిమాలిన చర్య. 140 పరుగులు చేసిన ఆటగాడికి క్రెడిట్ ఇవ్వాలి. అతని నాక్‌ను మెచ్చుకోవాలి. ఒకవేళ మీరు ప్రణాళిక ప్రకారం అతనిని 10 లేదా సున్నాకు ఔట్ చేస్తే సంబరాలు చేసుకోవచ్చు. కానీ, హెడ్ భారత బౌలర్లను ఊచకోత కోశాడు" అని సిరాజ్‌పై శ్రీకాంత్ విరుచుకుపడ్డాడు.ఇదిలా ఉండగా.. సిరాజ్, హెడ్ మధ్య వివాదం సద్దుమణిగింది. భారత్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా వీరిద్దరూ సంభాషించుకున్నారు. ఇక తమ మధ్య ఎలాంటి ఇబ్బందుల్లేవని, దీని నుంచి బయటకొచ్చి ముందుకు సాగుతామని మ్యాచ్ అనంతరం ట్రావిస్ హెడ్ వెల్లడించాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in